హరీశ్‌రావును కలిసిన బీఆర్‌ఎస్ మొగుడంపల్లి మండలాధ్యక్షులు



నవతెలంగాణ-జహీరాబాద్

బీఆర్ఎస్ మొగుడంపల్లి మండలా ధ్యక్షులుగా ఇటీవలే నియమితులైన సంజీవరెడ్డి స్థానిక ఎమ్మెల్యే కోనింటి మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మెన్ శివకుమార్‌తో కలిసి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు ను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సంజీవ్‌రెడ్డికి హరీశ్‌రావు శుభాకాం క్షలు తెలిపారు. మండలంలో పార్టీ పటిష్టతకు కృషి చేయాలని సూచించారు. సంజీవరెడ్డిని గతంలో కూడా పార్టీ అన్ని విధాల ఆదుకున్నదని.. మునుముందు కూడా ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటా రెడ్డి, పార్టీ జహీరాబాద్ మండలాధ్యక్షులు తట్టు నారాయణ, కోహిర్ మండలాధ్యక్షులు నర్సింలు,మాజి సర్పంచ్ లు రాజశేఖర్, పర్వేజ్, చిన్న రెడ్డి, కరణ్ రాజ్, జహీరాబాద్ మండల ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మెదక్

ఆదివారం | 10 నవంబర్ 2024 | www.navatelangana.com

మాజీ ఎంపీటీసీ కుమారుడిని ఆశీర్వదించిన కేసీఆర్



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం రామవరం-నందారం గ్రామాల మాజీ ఎంపీటీసీ లింగాల శ్రీనివాస్ కుమారుడు లింగాల సాయి మణికంఠ 15వ పుట్టినరోజు సందర్భంగా మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావును శనివారం కుటుంబ సభ్యులతో ఎర్రబెల్లి ఫామ్ హౌస్‌లో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా కేసీఆర్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపి మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆశీర్వదించారు.

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ని కలిసిన అఖిల్



నవతెలంగాణ-సంగారెడ్డి

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ని ఎర్రవెల్లి వ్యవసాయ క్షేత్రంలో బీఆర్ఎస్వీ జిల్లా నాయకుడు అఖిల్ శనివారం మర్యాదపూర్వకంగా కలశారు. ఈ సందర్భంగా ప్రజల మధ్యలో ఉంటూ వారికి అండగా ఉండేందుకు కృషి చేయాలని కేసీఆర్ తెలిపారని ఆయన చెప్పారు.

కార్యకర్తలకు ఎమ్మెల్యేల అభివాదం



నవతెలంగాణ-గుమ్మడిదల

నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని కొల్చారం మండలం చిన్న ఘనపూరం ధర్నాకు వెళ్తూ గుమ్మడిదల టోల్‌ప్లాజా బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే టి.హరీశ్ రావు, ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, వంటేరు ప్రతాప్‌రెడ్డిలు అభివాదం చేశారు. చిన్న ఘనపూరంలో నిర్వహించిన ధర్నాకు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్య కమంలో చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, కొలను బాల్‌రెడ్డి, మురళి తదితరులున్నారు.

గ్రామాల్లో కొనసాగుతున్న కుటుంబ సర్వే



నవతెలంగాణ-మనూర్

మనూర్, నాగలిగి ద్దా మండలాల పరధి లోని గ్రామాల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కొనసా గుతున్నది. సర్వే సిబ్బంది ఇంటికి స్టికర్ వేసి.. కుటుంబాల సంఖ్యను నమోదు చేశారు. కుటుంబ సభ్యుల వివరాలు అడిగి తెల్సుకుంటున్నారు. ఎంపిడిఓ మహేష్‌రావు ఈ సర్వేపై పర్యవేక్షణ చేపడుతున్నారు. గ్రామాలలో ఎన్యూమరేటర్లు సూపర్‌వైజర్లు విధిగా ప్రతి ఇంటికి వెళ్లి సర్వే నమోదు ప్రక్రియ కొనసాగిస్తున్నారు.

ఎన్యూమరేటర్లకు సమగ్ర సర్వే ఫారాలు అందజేత



నవతెలంగాణ-వట్‌పల్లి

ఎన్యూమరేటర్లకు ఎంపీడీవో శశి ప్రభ.. ఎంపీఓ కాజా మజురుద్దీన్‌తో కలసి సమగ్ర కుటుంబ సర్వే ఫారాలను శనివారం అందజేశారు. ఎన్యూమరేటర్లు సర్వేను సమగ్రంగా నిర్వహించాలని.. సర్వేలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా ఉపేక్షించేది లేదన్నారు. తమకు అప్పగించిన గ్రామాల్లో సర్వే పనులను పూర్తి చేయాలని.. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అధికారుల ఆదేశాలతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. సర్వే పేరుతో పాఠశాల విధులను నిర్లక్ష్యం చేయకుండా నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

బొమ్మరెడ్డిగూడెంలో సమగ్ర కుటుంబ సర్వే ప్రారంభం



నవతెలంగాణ-చౌటకూర్

మండలంలోని బొమ్మరె డ్డిగూడెం గ్రామంలో మాజీ సర్ప ంచ్ రఘు నాయక్ సమగ్ర కుటుం బ సర్వేను శనివారం చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడ సతూ.. గ్రామస్తులు ప్రతి ఒక్కరు తమ వృత్తితోపాటు సమా చారాన్ని అందించి అధికారులకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ మం డల అధ్యక్షులు గణపతి నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుమ్మ రి సాం ఏలు, రాములు, కార్యకర్తలు ఎన్యూమరేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకే

ఇంటింటి సర్వే



- ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ-సంగారెడ్డి/సిద్దిపేట కలెక్టరేట్

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వపరంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వర్తింపజేయాలనే సంకల్పంతో ఇంటింటి కుటుంబ సర్వే జరిపిస్తున్నామని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సర్వే విషయంలో ప్రజలు ఎలాంటి అనుమానాలకు గురికా వాల్సిన అవసరం లేదని, ప్రజల సందేహాలను నివృత్తి చేసేం దుకు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటిస్తూ ఇంటింటి సర్వేను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్లకు దిశానిర్దేశం చేశారు. తన క్యాంపు కార్యాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ప్రణాళికా శాఖ చీఫ్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సర్వేపై శనివారం సమీక్ష జరిపారు. హౌస్ లిస్టింగ్ ప్రక్రియను పూర్తి చేసుకుని శనివారం నుంచి ఇం టింటి సమగ్ర సర్వే ప్రారంభమైన నేపథ్యంలో ప్రతీ కుటుం బానికి సంబంధించిన వివరాలను పక్కాగా నమోదు చేయా లని సూచించారు. సర్వే నేపథ్యంలో ప్రజలకు అనేక సందే హాలు వస్తుంటాయని, వాటిని నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. ఎలాంటి సందేహలున్నా ఎన్యూ మరేటర్లు కలెక్టర్ల దృష్టికి తేవాలన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలకు లోనవకుండా ఎన్యూమరేటర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మంత్రులు, ఎమ్మెల్యేలు సర్వేలో భాగస్వాములు అయ్యేలా వారిని ఆహ్వానించాలన్నారు. ఇంటింటి కుటుంబ సర్వే మన దేశంలో జరిగే అతిపెద్ద కార్యక్రమాన్ని, సిబ్బంది నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తూ సర్వే విజయవంతం చేయాలన్నారు. సర్వే సమాచారం గ్రామ స్థాయిలోని చిట్టచివరి ఇంటికి చేరే విధంగా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, గ్రామాలు, పట్టణాల ప్రధాన కూడళ్లలో హోర్డింగ్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. కలెక్టర్లతో పాటు అన్ని స్థాయిలలోని అధికారులు సర్వే ప్రక్రియను పరిశీలిస్తూ సిబ్బందికి తగు, సలహాలు సూచనలు ఇవ్వాలని, ప్రధానంగా పట్టణాలపై దృష్టి పెట్టాలని కోరారు.

ఖచ్చితమైన సమాచారం సేకరించాలి

అనంతరం వీడియో సమావేశ మందిరంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. సర్వే కోసం జారీ చేసిన బుక్‌లెట్‌లోని అంశాలపై ఎలాంటి అనుమానాలు, సందేహాలకు తావులేకుండా ప్రజల నుండి ఖచ్చితమైన సమాచారం సేకరణతో వివరాలు నమోదు చేయాలని సూచించారు. సర్వే ప్రక్రియను సూపర్వైజర్లు, మండల ప్రత్యేక అధికారులు నిశితంగా పర్యవేక్షణ చేయాలని ఆదేశి ంచారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్వే ప్రక్రియ ను నిబద్ధతతో నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ప్రణాళికాబద్ధంగా చేపట్టాలన్నారు. ప్రజలు సర్వే సిబ్బందికి సహకరించి సమగ్ర సమాచారం ఇవ్వాలని కలెక్టర్ కోరారు. ప్రజల నుండి సేకరించిన సమాచారం పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగు తుందన్నారు. ఏవైనా సందే హాలు ఉంటే ఎంపిడిఓ, తహశీల్దార్ల దృష్టికి తేవాలని అన్నారు. సమగ్ర సర్వే నిర్వహించడానికి ఒక రోజు ముందు గ్రామాలు, పట్టణాలలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, జడ్పీసీఈఓ జానకిరెడ్డి, డీపీఓ సాయిబాబా, డీఆర్‌డీఓ జ్యోతి, పీడీ మెప్మా గీత, జిల్లా వ్యవసాయాధికారి శివకుమార్, జిల్లాసాంఘీక సంక్షేమశాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ సంక్షేమాధికారి జగదీష్, ఆర్డీఓలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కమిషనర్ తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో సాఫీగా సర్వే కొనసాగించాలి

సిద్దిపేట సమీకృత కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఎం. మనుచౌదరి జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఈ సర్వేలో పాల్గొని అన్ని శాఖల అధికారులు పూర్తిస్థాయి సమన్వయంతో ఎలాంటి సమస్య రాకుండా సాఫీగా సర్వేను నిర్వహించాలన్నారు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ సర్వే ను చేపట్టినందున సర్వేలో పాలుపంచుకునే జిల్లాస్థాయి నుంచి ఎన్యూమరేటర్ స్థాయి వరకు అధికారులకు ఎలాంటి సెలవులను ఇవ్వడం కుదరదన్నారు. ఇప్పటికే సెలవులు తీసుకున్న వారి సెలవులు రద్దయితాయన్నారు. సర్వేపై ప్రజలకు ఎలాంటి సందేహాలు ఉన్నా ప్రభుత్వ పథకాలను మరింత మెరుగుపరిచి మరింత సమర్థవంతంగా అందించేందుకు ఈ సర్వే చేస్తున్నామని వివరించి ప్రజల నుంచి సమాచారాన్ని సేకరించాలన్నారు. సర్వే గురించి ముందస్తుగా స్థానిక ప్రజాప్రతినిధులకు తెలియజేసి ప్రజా ప్రతినిధుల కుటుంబాలన్ని సర్వేలో పూర్తిస్థాయిలో నమోదు చేయాలన్నారు. జిల్లా నోడల్ అధికారి, ఆర్డీవోలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీవోలు ఎంపీఓలు సర్వే కార్యక్రమంను ప్రత్యేకంగా పర్యవేక్షించాలన్నారు. సర్వే ఫారాలను తహసిల్దార్, మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో భద్రపర్చాలన్నారు. డాటా ఎంటి ఆపరేటర్లను, కంప్యూటర్లను సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, సిపిఓ దశరథ్, సిద్దిపేట, హుస్నాబాద్, గజ్వేల్ ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను పట్టించుకోని కేంద్ర సర్కార్

హామీలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు విమర్శలు

నవతెలంగాణ-సదాశివపేట



కేంద్రంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజలను పట్టించుకోవడంలేదని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు విమర్శించారు.అలాగే రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభు త్వం కూడా హామీలన్నింటినీ విస్మరించిందని మండిపడ్డారు. సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగవ మాహసభల సందర్భంగా సదా శివపేటలో శనివారం జరిగిన సెమినార్‌లో ఆయన మాట్లా డుతూ.. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ చాలా బలహీన పడిందన్నారు. గతంలో అనుసరి ంచిన ఆర్థిక విధానాలు తప్పా.. ప్రజలకు ఉపయోగపడే కొత్తదనం ఏమీ లేదన్నారు. సరళీకృత ఆర్థిక విధానాలు అమలు చేస్తూ బహుళ జాతి సంస్థల కాపలా కాస్తున్న పరిస్థితి ఉందన్నారు. నైపుణ్యం పేరిట అప్రెండ్ షిప్ విధానం అంటూ దోచి ఎట్టాలని చూస్తోందన్నారు. ధరల పెరుగుదల భరించలేని స్థితికి చేరిందని ఆవేదన వ్యక్తం చేశారు. ధరలకు అనుగ ుణంగా వేతనాలు పెంచాల్సినప్పటికీ మీనమేషాలు లెక్కబ ెడుతున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం కేంద్రం దారిలోనే నడుస్తోందన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైంద న్నారు. రైతులు పండించిన పత్తికి రూ.10 వేలు మద్దతు ధర ఇవ్వాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. కాగా సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహాసభలు సంగారెడ్డి పట్టణంలో జనవరి 25 నుంచి 28 తేదీల్లో జరగనున్నాయన్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధి, తెలంగాణ ప్రజల సంక్షోభం పై ఈ సభల్లో చర్చిస్తారన్నారు. ఈ సభకు కేరళ ముఖ్యమంత్రి పినరై విజయన్, పొలిట్ బ్యూరో సభ్యులు ప్రకాష్ కరత్, బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. కాబట్టి పెద్ద సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు వి.ప్రవీణ్ కుమార్, నాయకులు అనిల్, ఎండి ఖయ్యూం, ఆంజనేయులు, మల్లేశం, శ్రీనివాస్, భూషణం, ఏ సబ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్స్‌కు రూ.18వేల ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలి

- అందరినీ పర్మినెంట్ చేయాలి
- వేతనాలు పెంచకుంటే మరో పోరాటం తప్పదు
- ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి



నవతెలంగాణ-సంగారెడ్డి

ఆశా వర్కర్స్‌కు రూ.18,000 ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాల ని..అందరినీ పర్మినెంట్ చేయాలని ఆశా వర్కర్స్ యూని యన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా యూనియన్ జిల్లా విస్తృతస్థాయి సమావేశాన్ని సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్స్ గత 20 ఏండ్ల నుంచి పనిచేస్తున్నా.. వారికి కనీస వేతనం లేదన్నారు. అనేక రకాల సర్వేలు చేస్తూ.. పేదలకు సేవలందిస్తున్నారన్నారు. కరోనా కష్టకాలంలో ప్రజల ప్రాణాలు కాపాడిన వారికి.. కనీస గుర్తింపు ఇవ్వడం లేదన్నారు. పెరుగుతున్న ధరలకు అన ుగుణంగా కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. అప్పటివరకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సమ్మె సందర్భంగా ఈ ప్రభుత్వ నాయకులు టెంట్ల వద్దకు వచ్చి వేతనాలు పెంచుతామని, పర్మినెంట్ చేస్తామని చెప్పి తొమ్మిది నెలలైనా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉందన్నారు. ప్రభుత్వ హామీ అమలు కోసం రాష్ట్రవ్యాప్తంగా మరో పోరాటం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.సాయిలు, యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వరలక్ష్మి, యశోద, నాయకులు ప్రశాంతి, వీరమని, లక్ష్మి, శశికళ, ప్రసన్న, శాంతకుమారి ఆశ వర్కర్స్ పాల్గొన్నారు.

ఐఐటీహెచ్‌లో నేషనల్ వెల్‌బీయింగ్ కాన్‌క్లేవ్



నవతెలంగాణ-కంది

సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలోని ఐఐటిహెచ్‌లో ఉన్నత విద్యా సంస్థలకు భారత ప్రభుత్వం విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మొదటి 'నేషనల్ వెల్‌బీం ఇంగ్ కాన్‌కేవ్'ని నిర్వహిస్తున్నారు. శనివారం ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గోల్ ఎంఈవో కార్యదర్శి కె. సంజయ్ మూర్తి హాజరయ్యారు. ఈ ప్రతిష్టాత్మక ఈవె ంట్‌కు హెూస్ట్ ఇన్‌స్టిట్యూషన్‌గా ఐఐటీహెచ్ ఎంపికైంది. విద్యార్థులు మరియు ఫ్యాకల్టీ సభ్యుల్లో మానసిక ఆరోగ్యం, స్థితిస్థాపకత మరియు శ్రేయస్సును ప్రోత్సహించడం లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ద్వారా హెూస్ట్ ఇన్‌స్టిట్యూషన్‌గా ఎంపిక చేయబడిన ఐఐటీహెచ్‌లో వివిధ సంస్థల నుండి 500 మంది ఈ కార్యక్రమానికి హాజరవుతున్నారు. అనేక సంస్థలు శ్రేయస్సు కోసం వారి అభివృద్ధి చెందుతున్న అభ్యా సాలను ప్రదర్శించే స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ సంద్భంగా ప్రొఫెసర్ బి.ఎస్. ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ మూర్తి మాట్లాడుతూ.. మనం మానసికంగా, శారీరకంగా, మానసికంగా గణనీయంగా ప్రభావితం చేసే స్థిరమైన ఉద్దీపనలతో నిండిన వేగవంతమైన ప్రపంచంలో జీవిస్తు న్నామన్నారు. ఇది తరచుగా ఒత్తిడికి దారితీస్తుందన్నారు. ఇది మానసిక ఆరోగ్యం, స్థితిస్థాపకత,మొత్తం శ్రేయస్సును మరింత మెరుగుపరుస్తుందన్నారు. ప్రతి వైఫల్యం సరైన మెదడు కార్యకలాపాలను ప్రోత్సహిస్తుంది కాబట్టి, వైఫల్యం విఫలమవడం సరైంది కాదని విద్యార్థులు గతంలో కంటే ఎక్కువ నేర్చుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ-మిరుదొడ్డి

మిరుదొడ్డి మండల కేంద్ర పరిధిలో నూతన ఉపాధ్యాయ ఉద్యోగులను కాంగ్రెస్ జిల్లా నాయకులు అమర్ ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు శనివారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి సమాజంలో చాలా విలువైనదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు మద్దెల రాజేశం, మాజీ ఎంపీపీ గజ్జల సాయిలు, ఉపాధ్యక్షులు హర్షద్, మల్లు పల్లి గ్రామం మాజీ సర్పంచ్ భూపతి గౌడ్, అల్వాల గ్రామం మాజీ సర్పంచ్ కిష్టయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు భూమా గౌడ్, చెన్నై భూపాల్ గౌడ్ మహేష్, పాల్గొన్నారు.

సామాజిక సేవ కోసం పనిచేస్తా



నవతెలంగాణ-జిన్నారం

సామాజిక పరమైన అభివృద్ధికి కంకణబద్ధంగా పనిచేస్తామని.. ఆర్కే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజాసేవ కోసం స్ఫూర్తిదాయకమైన సేవా కార్యక్రమాలు చేపడ తామని కాజిపల్లి ఆర్కే ఫౌండేషన్ చైర్మన్ అడ్వకేట్ దండే రమాకాంత్ అన్నారు. నిస్వార్థంగా స్వగ్రామమైన కాజి పల్లికి ఆర్కే ఫౌండేషన్ ద్వారా 181 జిఎంఆర్ కాలనీకు సౌకర్యవంతమైన దారి ఏర్పాటు.. కాజిపల్లి గ్రామం నుంచి బొల్లారం వెళ్లే దారి మరింత సౌకర్యవంతంగా మార్చడం తదితర కార్యక్రమాలు గ్రామస్తుల సహకారంతో చేపడుతున్నామ న్నారు. కాగా కొందరు కేసుల రాజకీయం చేసినంత మాత్రాన సేవాపరమైన తమ విస్తృత స్థాయి ఆశయాన్ని అడ్డుకోలేరన్నారు. ఆర్కే ఫౌండేషన్ ద్వారా చేపడుతున్న సేవాకార్యక్రమాలు ప్రజాహితమైన పనులు మరింతగా నిర్వహిస్తామన్నారు.

సర్వేకు ప్రజలంతా సహకరించాలి



నవతెలంగాణ-మునిపల్లి

సమగ్ర కుటుంబ సర్వేకు మండలంలోని ప్రజలంతా సహకరించాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి హరి నందన్‌రావు సూచించారు. మండ లంలో శనివారం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే కార్యక్రమాన్ని ఆయా గ్రామంలో ప్రత్యేక అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలు సర్వే ఎన్యుమరేటర్లకు విధిగా ఆధార్ కార్డులు,ే ంషన్ కార్డు, భూమికి సంబంధించిన ధరణి పాసు పుస్తకాలు అందించి సర్వేను విజయవంతం చేయాలన్నారు.

చేతబడి, బాణామతి,వ ంంత్రాలు మూఢనమ్మకాలు ఓ బూటకం





తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-తూప్రాన్

చేత బడి , బా ణా వు తి, మంత్రాలు మూఢనమ్మకమేనని డీఎస్పీ వెంకటరెడ్డి స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు తూప్రాన్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో తూప్రాన్ మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో పోలీస్ కళాబృందం, సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేతబడి బాణామతి మూఢనమ్మకాలపై శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పీ వెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ గ్రామాల్లో బాణామతి, చేతబడి పేరుతో ఎవరినైనా మోసం చేస్తే, వారిపై చట్టపరమైన చర్యలు చేపడతామని,సైబర్ నేరాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. డ్రగ్స్ మద్యానికి దూరంగా ఉండి రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండి హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని, పిల్లల్ని ఉన్నత చదువులు చదివించాలన్నారు. యువత తన భవిష్యత్తును ఆగం చేసుకోద్దని, ప్రేమ జోలికి వెళ్ళకూడదని సూచించారు. అమ్మాయిలను వేధించినట్లు రుజువైతే కేసులు నమోదు చేసి, జైలుకు పంపిస్తామన్నారు. ఈ సందర్భంగా సైంటిఫిక్ స్టూడెంట్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని, దొంగ స్వాములు భూత వైద్యులు ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా, సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను ఇంద్రజాల ప్రదర్శన ద్వారా ఉప్పులేటి నరేష్ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీఐ రంగకృష్ణ, ఏఎస్ఐ లక్ష్మి,పోలీస్ కళాబృందం ఇంచార్జి సురేందర్, ఇసాక్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 11న సుడా లేఅవుట్ బహిరంగ వేలంపాట

నవతెలంగాణ-సిద్దిపేటఅర్బన్: సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి పరిధిలో ఏర్పాటుచేసిన సుడా మోడల్ లేఅవుట్ బహిరంగ వేలం పాట ఈ నెల 11న, 20న నిర్వహిం చినట్లు సుడా వైస్ చైర్మెన్ అశ్విత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన సుడా లేఅవుట్ బహిరంగ వేలం పాటను గతంలో నిర్వహించడం జరిగిందని, మిగిలిపోయిన 98 ప్లాట్లకు తిరిగి మళ్లీ ఇప్పుడు వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేలంపాట సోమవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సుడా కార్యాలయంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆసక్తి కలవారు సంబంధిత పత్రాలతో సంప్రదించాలని కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
ఆదివారం | 10 నవంబర్ 2024 | www.navatelangana.com

అభివృద్ధికి నిధులు కేటాయించండి



నవతెలంగాణ-పటాన్‌చెరు

పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని భారతీ నగర్, రామచంద్రపురం, పటాన్‌చెరు డివిజన్ పరిధిలో జలమండలి ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు రూ.13 కోట్ల 20 లక్షల నిధులు కేటాయించాలని ఆ శాఖ ఎం.డి అశోక్ రెడ్డికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ఎం.డి కార్యాలయంలో శనివారం రోజున ఎమ్మెల్యే కలిసి.. డివిజన్ పరిధిలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులపై చర్చించారు. బల్దియ పరిధిలో నూతనంగా ఏర్పాటు అవుతున్న కాలనీలతో పాటు, పాత కాలనీలలో అంతర్గత మురుగునీటి కాలువలు, సీసీరోడ్ల నిర్మాణ పనులు చేపట్టేందుకు ప్రణాళికల సిద్ధం చేసినట్లు తెలిపారు. ఇందుకు అనుగుణంగా నిధులు కేటాయించాలని కోరారు. వీటితోపాటు గతంలో జలమండలికి కేటాయించిన ఆర్‌హెచ్‌సి ప్రాంతంలో ఆసుపత్రి సేవలు లేనందున స్థానిక అవసరాల కోసం జిహెచ్ఎంసికి కేటాయించాలని కోరారు. ఎందుకు సానుకూలంగా స్పందించిన ఎండి త్వరలోనే నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

నల్లవాగు ప్రాజెక్ట్‌లో చేప పిల్లల వితరణ



నవతెలంగాణ-సిర్గాపూర్

మండల పరిధిలోని నల్లావాగు గ్రామంలో గల నల్లావాగు ప్రాజెక్టులో ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి.సంజీవరెడ్డి, రాష్ట్ర మత్స్య సహకార సంఘాల సమాఖ్య లిమిటెడ్ చైర్మెన్ మెట్టు సాయి కుమార్‌లు శనివారం చేప పిల్లలను వదిలారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముదిరాజ్‌ల జీవితాల్లో వెలు గులు నింపాలని సీఎం రేవంత్ రెడ్డి ఉచిత చేప పిల్ల విడుదల కార్యక్రమా నికి శ్రీకారం చుట్టారన్నారు. ముదిరాజుల కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. అలాగే కుల వృత్తులు వారు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు.



పేటలో ఘనంగా ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు.

నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేటలోని 23 వార్డులో ఇంచార్జ్ కోడూర్ శరత్‌చంద్ర ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టీజీఐఐసీ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి పాల్గొనికేక్ కట్‌చేసి కార్యకర్తలకు, అభిమానులకు తినిపించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నిండునూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ గడిల రామ్‌రెడ్డి, కౌన్సిలర్ గుండు రవి, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మెన్ సదాకులకుమార్, కాంగ్రెస్ నాయకులు చిరంజీవి, శంకర్ గౌడ్, అర్షద్ పటేల్, రాయపాటి రమేష్, తుకారం, బిట్ల ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి యోగా పోటీలకు గంగారం విద్యార్థిని



నవతెలంగాణ-కొండాపూర్

మండల పరిధిలోని గంగారం ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న సుమతి జాతీయస్థాయి యోగ పోటీలకు ఎంపికైందని ప్రధానోపాధ్యాయులు పండరి నాయక్ తెలిపారు. ఈనెల6, 7, 8 తేదీల్లో వరంగల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రదర్శన కనబర్చి జాతీయ స్థాయికి ఎంపికైందన్నారు. కాగా ఈనెల 17 నుంచి 21 వరకు మహారాష్ట్ర కొల్హాపూర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటుందన్నారు. జాతీయ స్థాయికి ఎంపికైనందున గ్రామస్తులు నర్సింహారెడ్డి, అంజిరెడ్డి, నర్సింలు,భాస్కర్,శేఖర్,రవి, శివరాజ్ గౌడ్ ఉపాధ్యాయులు పలువురు ఆ విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

18 ఏండ్లు నిండితే ఓటర్‌గా నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-వట్‌పల్లి

18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని డిప్యూటీ తహసీల్దార్ షంబిరెడ్డి తెలిపారు. ఓటర్‌గా నమోదు చేసుకోవడానికి ఈనెల 25 వరకు ఎలక్షన్ కమిషన్ వెసులుబాటు కల్పించిందన్నారు. ఓటర్‌గా నమోదు చేసుకోవడానికి ఫారం 6, అభ్యంతరాలకు ఫారం 7, సవరణలకు, మార్పులు చెరుపులకు, నివాస గృహాలు, కొత్తగా ఏసిక్ దివ్యాంగులుగా గుర్తించుటకు ఫారం 8ను నింపి ecigov.in వెబ్సైట్ లేదా ఓటర్స్ హెల్ప్ లైన్ మొబైల్ ఏపీపీలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.



భయపెడుతున్న వీధి కుక్కలు..

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మిర్జాపూర్ (బి), రేజింతల్ గ్రామంలో గుంపులు గుంపులుగా తిరుగుతున్న వీధి కుక్కలతో ప్రజలు జంకుతున్నారు. ఇప్పటికే మేకలు, గొర్రెలు, పశువులపై దాడులకు సైతం పాల్పడ్డాయి. విచ్చల విడిగా కుక్కలు తిరుగుతుండడంతో చిన్నపిల్లలను బయటికి పంపాలంటే తల్లిదండ్రులు భయపడాల్సిన పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికైన సంబంధిత అధికారులు స్పందించి కుక్కల బెడద అరికట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



ఇంటింటి సర్వే ప్రక్రియ పరిశీలించిన అధికారులు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని మరియంపూర్, రత్నాపూర్, మామిడిగి, రామ్ తీర్థం, మెటల్‌కుంట, మ్యరుజాపూర్, రేజింతల్, గంగ్వార్ గ్రామాల్లో శనివారం చేపట్టిన ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను సంబంధిత అధికారులు పరిశీలించారు. ఎన్యూమరేటర్లు ఉపాధ్యాయులు కులగణన సర్వే చేపడుతున్నారని తహసీల్దార్ భూపాల్ తెలిపారు. కాగా ప్రతి ఇంటికి వెళ్లి సమగ్రంగా రేషన్ కార్డు, ఆధార్ కార్డు, మొబైల్ నెంబర్, పట్టాపాస్ పుస్తకం పూర్తి కుటుంబ వివరాలు సేకరించాలని సూపర్వైజర్ గురునాథ్ సూచించారు. ఇప్పటికి ఎన్ని కుటుంబాల వివరాలు సర్వే చేశారని అధికారులను అడిగి తెల్సుకున్నారు. ఈ కార్యక్రవ ంలో ఉప తహసీల్దార్ రాజిరెడ్డి, సూపర్వైజర్ గురునాథ్, ఉపాధ్యాయులు ఉన్నారు.



ఘనంగా సీఎం జన్మదిన సంబురాలు

నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని గుంజేటి, రామతీర్థంతోపాటు పలు గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకున్నారు. టపాకాయలు కాలుస్తూ సంబురాలు జరిపారు. ఈ కార్యక్రమంలో గుంజేటి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవి పటేల్, విష్ణు, జగదీష్, మల్లేష్ తదితరులు ఉన్నారు.

జిన్నారంలో అయ్యప్ప దీక్షలు

నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి మండల దీక్షలు సాంప్రదాయబద్ధంగా ప్రారంభమయ్యాయి. గ్రామానికి చెందిన పలువురు యువకులు అయ్యప్ప మాలను ధరించా రు. బొంతపల్లి వీరన్న గూడెం లోని అయ్యప్ప స్వామి ఆలయ ప్రాంగణం వద్ద మాలధారణ చేశారు. 41 రోజుల పాటు మండల దీక్షను స్థానిక కోదండ రామాలయం సన్నిధానంలో నిర్వహిస్తున్నారు. సుమారు 30 మంది వరకు అయ్యప్ప దీక్షలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో అంతి రెడ్డి గారి శ్రీనివాస్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, గౌండ్ల బ్రహ్మేందర్, గోకర్ శ్రీధర్ గౌడ్, గాండ్ల శ్రీనివాస్, ఆదర్శ్, నవీన్ రెడ్డి ,ప్రకాష్ తదితర అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేతో అట్టడుగు వర్గాల అభివృద్ధి

- వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని విద్యానగర్ కాలనీ వార్డు నెం 32లో సామాజిక, ఆర్థిక, విద్య ఉపాధి, రాజకీయ, కుల గణన సర్వే ప్రక్రియలో భాగంగా రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ కుటుంబ వివరాలను ఎన్యుమరేటర్ శనివారం నమోదు చేశారు. సర్వే ప్రక్రియలో విద్యానగర్‌లో గల ఇంటి నుంచి మంత్రి స్వయంగా తన కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయడం ద్వారా ప్రజలకు సర్వే యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఈ సర్వే దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రంలోనే జరుగుతుందన్నారు. ప్రజలు ఎలాంటి అపోహలు పడకుండా ఎన్యూమరేటర్లుకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సర్వే ప్రక్రియలో ప్రజల పట్ల ఎన్యూమరేటర్లు భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలు తమ వివరాలను సక్రమంగా, సమగ్రంగా నమోదు చేయడం ద్వారా ప్రభుత్వానికి అసలు పరిస్థితులను అర్థం చేసుకోవడంలో సహాయ పడుతుందన్నారు. సర్వే ద్వారా సేకరించిన సమాచారంతో ప్రభుత్వ విధానాల రూపకల్పన, కొత్త పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం సులభం అవుతుందన్నారు. ఈ సర్వేలో ప్రజలందరూ పాల్గొని పూర్తి సమాచారం అందించాలని సూచించారు. సర్వే ద్వారా సేకరించిన డేటాను విశ్లేషించడం ద్వారా, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల, ఇతర సామాజిక సమస్యలను అర్థం చేసుకోవచ్చన్నారు. సర్వేలో వివిధ వర్గాలకు చెందిన కుటుంబాల పూర్తి వివరాలను సేకరించడం జరుగుతుందని, సేకరించిన సమాచారంతో ప్రభుత్వం వారి అవసరాలకు తగిన విధంగా సహాయం చేయగలదని మంత్రి తెలిపారు. ప్రజల చురుకైన పాత్రతో, ప్రభుత్వం వారికి కావాల్సిన అవకాశాలను కల్పించగలగడం సాధ్యమవుతుందని, ప్రజల సహకారమే ప్రభుత్వానికి నిజమైన మార్గదర్శకం అని మంత్రి అన్నారు . సర్వే అధికారులను మంత్రి అభినందించారు. అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎన్యూమరేటర్, అధికారులు, తదితరులు సర్వే కార్యక్రమంలో పాల్గొన్నారు.

మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు మెట్రో పొడగించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జయరాజు
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ



నవతెలంగాణ-సంగారెడ్డి

మియాపూర్ నుంచి సంగారెడ్డి వరకు మెట్రోరైల్‌ను పొడగించాలని సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖను మెయిల్ ద్వారా శనివారం పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం మియాపూర్ నుంచి పటాన్చెరు వరకు మెట్రోను పొడిగిస్తున్నట్టుగా ప్రకటన చేయడాన్ని సీపీఐ(ఎం) స్వాగతిస్తుంద న్నారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు సంగారెడ్డి జిల్లా కేంద్రం కూత వేటు దూరంలో ఉన్నా.. నేటికి రైల్వేలైన్ లేక వెనుకబడే ఉన్నదన్నారు. పటాన్చెరుతో పాటు బొల్లారం, పాశమైలారం, ఖాజీపల్లి, బొంతపల్లి, సంగారెడ్డి, సదాశివపేట, జహీరాబాద్‌లో పెద్ద ఎత్తున వందల సంఖ్యలో పరిశ్రమలు వస్తున్నాయన్నారు. వాటిలో లక్షలాది మంది కార్మికులు వివిధ రాష్ట్రాల నుంచి వలస వచ్చి పని చేస్తున్నారన్నారు. రాష్ట్ర రాజధానిని ఆనుకుని ఉండటంతో సాఫ్ట్వేర్ ఉద్యోగులు, వ్యాపారస్తులు, చదువుల నిమిత్తం విద్యార్థులు, వివిధ వర్గాల ప్రజలు వేల సంఖ్యలో నిత్యం ప్రయాణిస్తున్నారన్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద పారిశ్రామి కవాడ పటాన్చెరుతోపాటు పాటు ఇస్నాపూర్, పాశమైలారం, జహీరాబాద్ ప్రాంతాల్లో పరిశ్రమలు వేగంగా విస్తరిస్తున్నాయన్నారు. బీహెచ్ఐఎల్, బీడీఎల్, ఓడీఎఫంటి ప్రభుత్వ రంగ పరిశ్రమలతో పాటు అనేక భారీ మధ్యతరహా పరిశ్రమలు ఉన్నాయన్నారు. వేలాది మంది పరిశ్రమలలో పని చేస్తున్నారన్నారు. ప్రతిష్టాత్మకమైన ఐఐటి కూడా సంగారెడ్డిలోనే ఉన్నదన్నారు. సంగారెడ్డి మెడికల్ కాలేజ్ ఎమ్మెన్నార్ గీతం, వాక్సన్ యునివర్సిటీలు, జెఎన్టీయు వంటి కళాశాలలకు ఉన్నాయన్నారు. నిత్యం హైదరాబాద్ నుండి ఇక్కడికి వేలాది మంది రాకపోకలు సాగిస్తుంటురన్నారు. హైదరాబాద్ చుట్టూ నాలుగు నేషనల్ హైవేలున్నాయని.. అందులో అత్యధికంగా సంగారెడ్డి నుంచి వెళ్తున్న బాంబే నేషనల్ హైవేపైనే రాకపోకలు సాగిస్తుంటారన్నారు. ప్రస్తుతం సంగారెడ్డి వరకు మెట్రోను విస్తరించడం వల్ల రాకపోకలు సులభతరం అవుతాయన్నారు. కావునా తక్షణమే మెట్రో విస్తరణ కోసం నిధులు కేటాయించి పనులు ప్రారంభించాలని ముఖ్యమంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.నర్సింలు జిల్లా కమిటీ సభ్యులు పి. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సీసీఐలోనే పత్తిని విక్రయించాలి



నవతెలంగాణ-వట్‌పల్లి

పత్తిని దళారులకు తక్కువ ధరకు విక్రయించి నష్టపోవద్దని.. మార్కెట్ తరపున ప్రారంభించిన సీసీఐలోనే అమ్ముకొని లబ్ది పొందాలని ఏఎంసీ చైర్మెన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి సూచించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో చైర్మెన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి ఆధ్వర్యంలో శనివారం మొదటి పాలకవర్గ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మార్కెట్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు మంత్రి దామోదర రాజనరసింహ సహాయంతో నిధులను సమకూర్చుకొని మార్కెట్ అభివృద్ధి చేసుకుందామన్నారు. 8 శాతం నుంచి 12 శాతం వరకు తేమ ఉన్న పత్తి పంటను సీసీఐ కొనుగోలు కేంద్రంలోనే విక్రయించాలని.. అందుకు రూ.7521 మద్దతు ధర లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ కార్యదర్శి సునీల్, డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కులగణన పకడ్బందీగా నిర్వహించాలి





నవతెలంగాణ-హత్నూర

సమగ్ర కుల గణన ఇంటింటి సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని హత్నూర తహశీల్దార్ పర్వీన్ షేక్ సూచించారు. మండల పరిధిలోని నాగుల్ దేవులపల్లి, హత్నూర గ్రామాల్లో శనివారం చేపట్టిన సర్వేను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. సర్వేలో భాగంగా ప్రజలు అనేక సందేహాలు వ్యక్తం చేస్తుంటారని.. అందుకు ఎన్యూమరేటర్ల బాధ్యతయుతంగా నివృత్తి చేస్తూ ముందుకు సాగాలని సూచించారు. సమగ్ర సమాచారం సేకరణ వల్ల అర్హులైన ప్రతీ ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు పథకాలు పక్కాగా అందుతాయన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా చూడాలని సర్వే పూర్తి చేయాలని సూచించారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన..

సికండ్లాపూర్ గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను తహశీల్దార్ పర్వీన్ షేక్ పరిశీలించారు. రైతులు పండించిన ప్రతీ గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎలాంటి పరిస్థితుల్లో కూడా దళారులను ఆశ్రయించవద్దని రైతులకు సూచించారు. తేమ శాతం ఉండేవిధంగా రైతులు చూసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద తాగే నీరు గోనె సంచులు రైతులకు అందుబాటులో ఉంచాలని ఐకెపి సిబ్బందికి సూచించారు.

గురుకులాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్‌రూరల్

గురుకుల సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ డీవైఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు మహిపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ జరిగిందని విషయం తెల్సుకుని ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో శనివారం మహాత్మ జ్యోతి రావు పూలే పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సొంత భవనం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గదులల్లో ఫ్యాన్లు లేవని.. కిటికీలకు దోమతెరలు లేక దోమల వల్ల విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారన్నారు. దాంతో అనారోగ్యం పాలవుతున్నారని.. స్టాఫ్ నర్స్ లేకపోవడం వల్ల పేరెంట్స్‌ని పిలిపించి ఇంటికి పంపించడం జరుగుతుంద న్నారు. కొంత మంది విద్యార్థులు ఒక్కరోజు నాలుగు నుండి ఐదుసార్లు వాంతులు చేసుకున్న దుస్థితి కూడా ఉందన్నారు. ఇది తరచుగా తాగే నీరు, భోజనం వల్లే జరుగుతుందని విద్యార్థులు చెప్పుకొచ్చారన్నారు. విద్యా సంవత్సరం పూర్తి కావస్తున్న విద్యార్థులకు బ్లాంకెట్స్, స్వెటర్స్, షూస్ సెవెంత్ క్లాస్ వాళ్లకు టెక్స్ట్ బుక్స్ కూడా రాలేదని.. బాత్రూంలు పరిశుభ్రంగా లేవన్నారు. బాత్రూంలో ట్యాప్స్ లేక వాటర్ వృథాగా పోతున్నదన్నారు. ఆర్ఓఆర్ ప్లాంట్ గత రెండేండ్ల క్రితం పాడైనా ఇప్పటివరకు నిధులు లేవని బాగు చేయలేదన్నారు. దాంతో విద్యార్థులు మిషన్ భగీరథ బోర్ వాటర్ తాగాల్సి వస్తున్నదన్నారు. మిషన్ భగీరథ ట్యాంక్ కడగకపో వడంతో రోగాల పాలవుతున్నారన్నారు. అలాగే ఇతర ఉద్యోగాల ప్రిపరేషన్ కోసం గురుకుల ఫ్యాకల్టీ వెళ్లిపోవ డంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కావున ప్రభుత్వం గురుకులల్లో టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలని అధిక నిధులు కేటాయించి అద్దె భవనంలో కొనసాగుతున్న గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, గురుకులాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

మంచినీటి బోర్లను ప్రారంభించిన నిర్మల జగ్గారెడ్డి



నవతెలంగాణ-సదాశివపేట

సదాశివపేట పట్టణంలోని 2వ వార్డ్ శివపురి కాలనీలో ఎస్‌డీఎఫ్ నిధుల ద్వారా నూతనంగా ఏర్పాటు చేసిన మంచినీటి బోర్లను, హైమాస్టింగ్ లైట్లలను రాష్ట్ర పరిశ్రమల మౌలికల సదుపాయాల సంస్థ చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గంలో సమస్యలను తక్షణమే పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. వార్డులో నీటి సమస్య ఎక్కువ ఉందని వార్డు కౌన్సిలర్ తన దృష్టికి తీసుకురావడంతో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.10 లక్షలతో కాలనీలో మంచినీటి బోర్లు , హైమాస్టింగ్ లైటు ఏర్పాటు చేసినట్టు చెప్పారు. అనంతరం వార్డు ఇంచార్జ్ చిరు మాట్లాడుతూ.. వార్డులో నెలకొన్న మంచినీటి సమస్యను తీర్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మెన్ గడీల రామ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ సదాకుల కుమార్, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, కౌన్సిలర్ లు గుండు రవి, లక్ష్మీ ప్రసన్న శంకర్ గౌడ్, నాయకులు చిరు,కోదూరి శరత్, బిట్ల ప్రేమ్,రాములు గౌడ్, అశి రెడ్డి,వెంకన్న కాలనీ వాసులు పాల్గొన్నారు.

పిల్లల పండగకు ముస్తాబైన ఆర్ఎల్ఆర్ కళాశాల





నవతెలంగాణ-జహీరాబాద్

జిల్లాలోనే ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 'జహీరాబాద్ పిల్లల పండగ'కు నిర్వహణ కమిటీ పూర్తి ఏర్పాట్లు చేశారు. జహీరాబాద్ పట్టణంలోని ఆర్ఎల్ఆర్ జూనియర్ కళాశాలలో నేడు(ఆదివారం) జరగనున్న ఈ కార్యక్రమంలో 76 పాఠశాలల నుంచి 2500 మంది విద్యార్థులు పాల్గొంటారని నిర్వాహకులు డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. ఆర్గనైజర్లు 50 మంది, ఈవెంట్స్ ఇన్చార్జీలు 40 తోపాటు 130 మంది వాలంటీర్‌తో మూడో పిల్లల పండగను నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులతోపాటు వివిధ పోటీల్లో పాల్గొనేందుకు సంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి పాల్గొనేందుకు వచ్చిన వారికి అన్ని విధాల ఏర్పాట్లు చేశామన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు కావాల్సిన సామగ్రితో పాటు వారికి ప్రశంసల పత్రాలు, బహుమతులు కూడా అందజేస్తామన్నారు. జహీరాబాద్‌లో తోపాటు జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి అధ్యాపకులు పాల్గొంటారన్నారు.

సీపీఐ(ఎం) మహాసభలను జయప్రదం చేయాలి



నవతెలంగాణ-కొండాపూర్

జనవరి 25 నుంచి 28 వరకు సంగారెడ్డి పట్టణంలో జరగనున్న సీపీఐ(ఎం) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నరసింహులు పిలుపునిచ్చారు. పార్టీ కొండాపూర్ మండల కార్యాలయంలో శనివారం జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జనవరి 25న వేలాదివందితో భారీ బహిరంగ సభ ప్రారంభం అవుతుందన్నారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ హాజరవుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిలాల నుంచి పార్టీ ప్రతినిధులు నాలుగు రోజులపాటు ఈ మహాసభలో పాల్గొంటారన్నారు. ఈ మహాసభలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించి ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పలు తీర్మానాలను రూపొంది స్తామన్నారు. కాగా ఈ మహాసభల జయప్రదం కోసం కొండాపూర్ మండలంలోని ప్రజలందరూ ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్ర మంలో పార్టీ మండల నాయకులు బాబురావు, నర్సింలు, వెంకయ్య,సుధాకర్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ధర్నాకు బీఆర్ఎస్ నాయకుల మద్దతు



నవతెలంగాణ-జహీరాబాద్

పెండింగ్ లో ఉన్న పీఎఫ్, ఈఎస్ఐ డబ్బులను వెంటనే జమ చేయాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు నిర్వహిస్తున్న ధర్నాకు బీఆర్ఎస్ నాయకులు శనివారం మద్దతు తెలిపారు. ధర్నా శిబిరానికి వెళ్లి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్, బండి మోహన్ మాట్లాడుతూ.. కార్మికుల 11 నెలల పీఎఫ్ డబ్బులు, 6 నెలల ఈఎస్ఐ డబ్బులను మున్సిపల్ అధికారులు వారి అకౌంట్లో జమ చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి మున్సిపల్ కార్యాలయం ఎదుట గత కొన్ని రోజులుగా ధర్నా నిర్వహిస్తున్నా.. అధికారులు స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యహరిస్తున్నారన్నారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి కార్మికుల సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్య పరిష్కారమయ్యేంతవరకు కార్మికులకు బీఆర్ఎస్ అండగా ఉంటుందన్నా. గతంలో తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు నాటి సీఎం కేసీఆర్ కార్మికులకు జీతాలు పెంచి కంటికి రెప్పలా కాపాడుకున్నారన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సంయుక్త కార్యదర్శి మహిపాల్, విద్యార్థి విభాగం ఇన్చార్జ్ రాకేష్, మాజీ కౌన్సిలర్ మహమ్మద్ అలీ, బి.ఆర్.ఎస్ నాయకులు శివప్ప, గణేష్, అలీ, వహీద్, కనుకుంట్ల శ్రీకాంత్, వడ్డే నాగేష్, తదితరులు పాల్గొన్నారు

సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేకు ప్రజలు సహకరించాలని బొల్లారం మున్సిపల్ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని మల్లన్న బస్తిలో సమగ్ర కుటుంబ సర్వేను కౌన్సిలర్ చంద్రారెడ్డి శనివారం ప్రార ంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వివరాల సేకరణ నిమిత్తం ఇంటికి వచ్చే ఎన్యుమరేటర్లకు సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతిలో భాగంగా సామాజిక, ఆర్థిక, ఉపాధి, రాజకీ య కుల గణనతో ప్రభుత్వానికి పూర్తి వివరాలు తెలుస్తా యన్నారు. తద్వారా పథకాలు, కార్యక్రమాల అమలుకు ప్రభుత్వానికి ఉపయుక్తంగా ఉంటుందన్నారు. ఇంటికి వచ్చే సర్వే బృందాలకు సమగ్ర వివరాలను అందించి సహకరి ంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్చార్జ్ వినోద్, స్థానిక నాయకులు రవీందర్ రెడ్డి, సందేశ్, ఎన్యుమరేటర్లు నర్సింహా రెడ్డి, జోత్స్న, ఝాన్సీ, రాణి, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ నమోదు, పోలింగ్ కేంద్రాల తనిఖీ



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని గంగ్వార్, మిర్జాపూర్ (బి), ఖలీల్‌పూర్, న్యామతబాద్, మరియంపూర్, రత్నాపూర్, మిర్జాపూర్(ఎన్) గ్రామాల్లో రెవెన్యూ అధికారులు ఓటర్ నమోదు స్పెషల్ క్యాంప్‌ను, పోలింగ్ బూత్‌లను తహసీల్దార్ భూపాల్ శనివారం పరిశీలించారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీఎల్వోలు తప్పకుండా అందుబాటులో ఉండాలన్నారు. 1 జనవరి 2025 నాటికి 18 ఏండ్లు పైబడిన యువతీ యువకులు కొత్త ఓటర్ల స్పెషల్ డ్రైవ్‌లో నమోదు చేసుకోవాలన్నారు. నేటి సాయంత్రం 5 వరకు అన్ని పోలింగ్ బూత్‌లో స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని.. ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆయనతోపాటు ఉప తహసీల్దార్ రాజిరెడ్డి, ఆర్ఐ శ్యామ్ రావు, పంచాయతీ కార్యదర్శి, బీఎల్వోలు వివేక్, ఉన్నారు.

నేడు ఉపాధి పనుల సామాజిక తనిఖీ

నవతెలంగాణ-న్యాల్‌కల్

2023-24 సంబంధించి చేపట్టిన ఉపాధి హామీ పనులపై నేటి నుంచి మూడ్రోజుల పాటు సోషల్ ఆడిట్ నిర్వహించనున్నట్టు ఎంపీడీవో రాజశేఖర్ తెలిపారు. ఉపాధి హామీ పనుల కొలతలు, రికార్డులను డీఆర్పీలు సామాజిక తనిఖీ చేయనున్నారు. ఈ మేరకు మండల ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ సెక్రెటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లకు కోఆర్డినేషన్ ఉపాధి హామీ పనులపై శనివారం సమావేశం నిర్వహించారు.

పోగొట్టుకున్న మొబైల్‌ను బాధితులకు అప్పజెప్పిన పోలీసులు

నవతెలంగాణ-నిజాంపేట





మండల పరిధిలోని నస్కల్ గ్రామానికి చెందిన ఆకుల రమేష్ గౌడ్ ఆటోలో వెళుతుండగా తన మొబైల్‌ను మార్గమధ్యంలో పోగొట్టుకున్నాడు అతను వెంటనే నిజాంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సిఈఐఆర్ సైట్‌లో అప్లై చేసి వెతికి అప్పగించడం జరిగిందని, అదేవిధంగా జనగామకు చెందిన శోభన్ బాబు రామాయంపేట్ నుంచి బస్సులో వస్తుండగా తన మొబైల్ ఫోన్ పడిపోగా ఆ ఫోన్ హైదరాబాద్ సీఐడి కానిస్టేబుల్ సిద్ధ రాములుకు దొరకగా నిజాంపేట పోలీస్ స్టేషన్లో ఇవ్వగా బాధితున్ని పిలిచి ఫోన్ అప్పగించడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా నందిగామ గ్రామానికి చెందిన సంగు యాదగిరి నెల రోజుల క్రితం సిద్దిపేట నుంచి నందిగామ గ్రామానికి బైక్ పై వస్తుండగా మొబైల్ పోగొట్టుకోవడం జరిగింది. నిజాంపేట పోలీస్ స్టేషన్లో సంప్రదించగా సిఈఐఆర్ అప్లై చేయగా మొబైల్ వెతికి పట్టి అతనికి అప్పజెప్పడం జరిగిందని, నిజాంపేట ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సునీత, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
మెదక్
3
ఆదివారం | 10 నవంబర్ 2024 | www.navatelangana.com

మైట మలేషియాలో డప్పు ప్రదర్శన

నవతెలంగాణ-మిరుదొడ్డి



మైట మలేషియాలో తెలంగాణ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ 10 ఏళ్ల పండుగ ప్రోగ్రాం కోసం మైటాలో డప్పు ప్రదర్శన కార్యక్రమంలో తెలంగాణ బిడ్డ అందే భాస్కర్ పాల్గొన్నారు. తెలంగాణలో ఆహ్వానం మేరకు ఉస్తాద్ పెరణి రాజ్ కుమార్ పెరణి నృత్యం, అందె డప్పు భాస్కర్ ఉస్తాద్ బృందం వీరిద్దరికి మలేషియాలో సుబ్రహ్మణ్యం స్వామి టెంపుల్ , ప్రపంచ ప్రఖ్యాతి కంచిన ట్విన్ టవర్స్ ముందు ప్రదర్శించారు. వీరికి తెలంగాణ బాషా సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ ప్రోద్బలంతో ముందుకు పోతున్నారు. గల్లి ,పల్లెల నుండి గల్లీ నుంచి విదేశీ ఖండతారాలకు విష్వవేదిక మీద వీరు చేస్తున్న కృషిని అబినదిద్దాం వీరికి ప్రపంచ వ్యాప్తంగా ఇంకా మరిన్ని ప్రదర్శనలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

మానేపల్లి విద్యార్థులను అభినందించిన డీఈఓ

నవతెలంగాణ-వెల్దుర్తి

ఉమ్మడి మెదక్ జిల్లా అండర్ 14 బాలికల విభాగంలో ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మానేపల్లి జెడ్పీహెఎస్ విద్యార్థులను డీఈఓ రాధాకిషన్ శనివారం అభినందించారు. జెడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు శనివారం డీఈఓ రాధాకిషన్ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా డీఈఓ మాట్లాడుతూ విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దిన వ్యాయమ ఉపాధ్యాయులు సంతోషకుమార్‌ను, ఉపాధ్యాయ బృందాన్ని సన్మానించి అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో కూడా విద్యార్థులు తమ పప్రతిభను కనబర్చి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కౌసల్య, ఉపాధ్యాయులు అమోస్, అజామ్, పీనా, శ్రీనివాస్, సరళ, పోచయ్య యాదగిరి, నరేందర్ రెడ్డి, రమాదేవి,లు పాల్గొన్నారు

గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. హవేలి ఘనపూర్ ఏఎస్ఐ రాజు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చౌట్లపల్లి గ్రామానికి చెందిన బుచ్చయ్య గారి నవీన్ (20) తనకు పెళ్లి చేయమని కుటుంబ సభ్యులను కోరగా వచ్చే సంవత్సరం పెళ్లి చేస్తామని కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో మనస్థాపం చెంది పురుగుల మందు తాగి నవీన్ ఆత్మహత్యకు ప్రయత్నించాడు. వెంటనే చుట్టుపక్కల వారు గమనించి నవీన్‌ను మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స చేయించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ రాజు తెలిపారు.

బాధితురాలికి రాణే మైత్రి అసోసియేషన్ ఆర్థిక సాయం


నవతెలంగాణ-గజ్వేల్



రిమ్మనగూడ గ్రామానికి చెందిన మదారి- పద్మ దంపతుల కుమార్తె చంద్రకళకు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయాలు కావడంతో ఆర్థిక సాయం అందజేసినట్లు రానే మైత్రి అసోసియేషన్ సభ్యులు బండ్ల స్వామి, కాల్వ రవికుమార్ తెలిపారు. శనివారం వారు మాట్లాడుతూ రోడ్డు పై కారు ప్రమాదానికి గురై తీవ్ర గాయాలవ్వడంతో చికిత్స ఖర్చు ఎక్కువగా అవుతుందని వైద్యులు తెలిపారు. నిరుపేద కుటుంబం కావడంతో చికిత్స చేయించుకోవడానికి ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకున్న అసోసియేషన్ సభ్యులు హాస్పిటల్ కి వెళ్లి వారిని పరామర్శించి కుటుంబ సభ్యులకు అసోసియేషన్ తరపున రూ.6 వేల ఆర్థిక సాయం అందించారు.

దేవాలయ నిర్మాణానికి కృషి

నవతెలంగాణ-గజ్వేల్



దేవాలయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. శనివారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని గుండనపల్లి నల్ల పోచమ్మ తల్లి దేవాలయాన్ని ఆయన సందర్శించారు. ఆ గ్రామ ప్రజల కోరిక మేరకు నిర్మాణంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్న నా సహకారం తప్పకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్, రాష్ట్ర సర్పంచుల ఫోరం కన్వీనర్ చిట్కుల మహిపాల్ రెడ్డి, పీసీసీ రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి, యూత్ కాంగ్రెస్ జిల్లా అభ్యర్థి అనిల్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ కార్యదర్శి జానీ, సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ బాబా, ఫని దర్ చౌదరి కన్నా యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

కార్తీక మాసంలోని శ్రవణ నక్షత్రం ప్రత్యేకం


నవతెలంగాణ-గజ్వేల్



కార్తీకమాసంలో వచ్చే శ్రవణ నక్షత్రంను పురస్కరించుకొని శనివారం శ్రీరామకోటి భక్త సమాజం ధార్మిక సేవా సంస్థ ఆధ్వర్యంలో అద్దాల మందిరం వద్ద మహాశివునికి రామకోటి రామరాజు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కోటి శివలింగాలను పూజించిన ఫలితం ఈ శ్రవణ నక్షత్రం వల్ల కలుగునన్నారు. ఈ కార్తీకమాసంలో దీపారాధన చాలా శ్రేష్ఠమైనదన్నారు. శివాలయాల్లో, వైష్ణవ దేవాలయాల్లో ప్రతిఒక్కరు దీపాలు వెలిగించి భక్తిలో మునిగిపోయే మాసమే ఈ కార్తీకమాసం అన్నారు.

ముందు ఒక మాట తర్వాత వెరొక మాట

నవతెలంగాణ-గజ్వేల్



కాంగ్రెస్ ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తర్వాత మరొక మాట మాట్లాడుతున్నట్టు గా ఉందని, బీఆర్ఎస్ గజ్వేల్ నాయకులు నర్సింగారావు అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చెప్పి కులగలన పేరుతో కాలయాపన చేయాలని చూస్తుందేమో అనిపిస్తుందన్నారు. రిజర్వేషన్ విధానం నిజానికి రాజ్యాంగ రచనలోనే బీసీలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. వెనుకబడిన తరగతులకు అర్హత గల విద్యా ఉద్యోగాల్లో 70 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచమంటే మాత్రం 50శాతం సీలింగ్ ముచ్చట ముందట పెడతారని అన్నారు. ఒకవేళ ఆర్థిక వెనకబాటు ఆధారంగానే ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ఏర్పాటు చేసి ఉపకార వేతనం పొందేలా చేసి ఎస్సీ, ఎస్టీలకు, బీసీలకు న్యాయం చేయాలన్నారు. ఓసీలకు మాత్రం వాళ్లకు మాత్రం ఎనిమిది లక్షల నిర్ధారించడం ఏ రకమైన న్యాయ సూత్రము బీజేపీ నాయకులు చెప్పాలన్నారు.

కుటుంబ సర్వేను పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు మండల కేంద్రంలో చేపట్టిన సమగ్ర ఇంటింటా కుటుంబ సర్వేను శనివారం జిల్లా పంచాయతీ అధికారి, మండల ప్రత్యేక అధికారి దేవకీ దేవి పరిశీలించారు. మూడు రోజుల పాటు సర్వే చేసే ఇండ్లకు స్టిక్కర్లు అతికించిన విషయం తెలిసిందే. ఆమె ఎన్యూమరేటర్‌లు అడిగినా సందేహాలను నివృత్తి గావించారు. సర్వే చేస్తున్న ఎన్యుమారేటర్లకు పలు అంశాలపై సూచనలు చేశారు. సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా తహసీల్దార్ జి. సరిత మాట్లాడుతూ మండల కేంద్రంలో 15 బ్లాక్ లుగా విభజించి సర్వేను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు సర్వేను అధికారులకు సహకరించి విజయవంతం చేయాలని కోరారు. వారితో పాటు డీఎల్పీఓ మల్లిఖార్జున్, ఎంపీఓ సత్యనారాయణ, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ ప్రవీణ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి వి.చంద్రకళ, సూపర్ వైజర్లు, ఏమ్యూమా రేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబం సర్వే అధికారులకు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-హవేలి ఘనపూర్



ప్రతి కుటుంబం సమగ్ర కుటుంబ సర్వే అధికారులకు సహకరించి ఎన్యుమరేటర్లకు పూర్తి సమాచారాన్ని తెలియజేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ప్రక్రియను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శనివారం పరిశీలించారు. గ్రామంలో ఎన్యుమరేటర్లు సర్వే నిర్వహిస్తున్న సరళిని పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి కుటుంబం సర్వే అధికారులకు సహకరించి పూర్తి సమాచారాన్ని ఎన్యుమరేటర్లకు తెలియజేయాలని సూచించారు. ఈ సర్వే ద్వారా ప్రజల ఆర్థిక పరిస్థితులు, విద్యా ఉపాధి అవకాశాలు, సామాజిక స్థితిగతులు, కుల వివరాలు వంటి అంశాలను సమగ్రంగా సేకరించడం జరుతుందన్నారు. ఈ సర్వే ప్రక్రియతో ప్రభుత్వ విధానాలు అభివృద్ధి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాల లబ్ధికి సర్వే ఎంతగానే ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సింధు రేణుక, ఎంపీడీవో పరమేశ్వర్ గౌడ్, ఎన్యుమరేటర్లు, తదితరులు, పాల్గొన్నారు.

పూర్తి వివరాలు సేకరించండి



నవతెలంగాణ-గజ్వేల్

సామాజిక, ఆర్థిక, కుల గణాంకాల సర్వేలో కుటుంబాల వివరాలను పూర్తిస్థాయిలో సేకరించాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నరసయ్య అన్నారు. శనివారం సర్వే చేస్తున్న అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి ఇంటిని సర్వే చేసేలా సలహాలు సూచనలు ఇచ్చినట్టు ఆయన తెలిపారు. ప్రజలు సైతం సర్వేకొచ్చిన అధికారులతో సహకరించాలని ఆయన కోరారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ప్రతి ఇంటి కి వెళ్లి కుటుంబ వివరాలు సేకరించుకోవాలని ఆయన కోరారు.

విద్యార్థి చేతిపై మంటలు లేపిన నరేష్

- శాస్త్రీయ సమాజ నిర్మాణానికి విద్యార్థులు కృషి చేయాలి



నవతెలంగాణ-తూప్రాన్

శాస్త్రీయ సమాజ నిర్మాణానికి విద్యార్థులు కృషి చేయాలని సైంటిఫిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడు ఉప్పులేటి నరేష్ అన్నారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు తూప్రాన్ సీఐ రంగాకృష్ణ ఆధ్వర్యంలో శనివారం తూప్రాన్ మండల కేంద్రములోని గీత జూనియర్ కళాశాలలో వ్యక్తిత్వ వికాసం-సైన్సు-మూఢనమ్మకాల నిర్మూలన అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉప్పులేటి నరేష్ హాజరై మాట్లాడుతూ సమాజంలోని మూఢనమ్మకాలను విద్యార్థులు వదిలిపెట్టి శాస్త్రీయ సమాజ నిర్మాణానికి నడుం బిగించాలని, దొంగ స్వాములు, భూత వైద్యులు, ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని ఆర్థికంగా సామాజికంగా మోసం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మూఢనమ్మకాలు లేని శాస్త్రీయ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. డ్రగ్స్ మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండి ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఉప్పులేటి నరేష్ మాంత్రికులు భూత వైద్యులు మోసం చేసే కుట్రలను సైన్స్ మ్యాజిక్ షో ద్వారా విద్యార్థులకు వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రామాంజనేయులు, చైర్ పర్సన్ ఉష, ఇంచార్జి ప్రిన్సిపాల్ సుధారాణి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, హెడ్ కానిస్టేబుల్ ధర్మయ్య, పోలీస్ సిబ్బంది రాజు, సలక్షన్, నరేందర్, సహదేవ్, అధ్యాపక బృందం, పాల్గొన్నారు.

ఇమాంపూర్‌లో సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న జడ్పీసీఈఓ

- జెడ్పీ సీఈవో సిహెచ్.ఎల్లయ్య

నవతెలంగాణ-తూప్రాన్



మండలంలోని ఇమాంపూర్ గ్రామంలో చేపడుతున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో జెడ్పీ సీఈవో ఎల్లయ్య శనివారం పాల్గొన్నారు. సర్వేలో కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేయాలన్నారు. గ్రామంలో ప్రతి ఇల్లుకు హౌస్ లిస్టింగ్ చేసి స్టిక్కర్లు అతికించాలన్నారు. సర్వేలో తప్పులు లేకుండా కుటుంబ సభ్యుల వివరాలను నమోదు చేయాలని ఎన్యుమరేటర్లకు సూచించారు. గ్రామస్తులు సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శేషాద్రి, ఇమాంపూర్ పంచాయతీ కార్యదర్శి లావణ్య గ్రామస్తులు, పాల్గొన్నారు.

వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన తహశీల్దార్

- రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు
- తహశీల్దార్ విజయలక్ష్మి

నవతెలంగాణ-తూప్రాన్



మండలంలోని వెంకటాయపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ విజయలక్ష్మి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే వడ్లను అమ్ముకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరను రైతుల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. సన్న రకం వడ్లకు బోనస్‌తో కలిపి మద్దతు ధర కల్పిస్తామన్నారు. దొడ్డు రకం వడ్లకు ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ఇచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు మంచినీటి సౌకర్యాలు కల్పించాలని నిర్వాహకులను ఆదేశించారు. అకాల వర్షాలు కురిస్తే దాన్యం తడవకుండా కాపాడుకోవడానికి టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. హమాలీ కార్మికుల కొరత లేకుండా గన్ని బ్యాగుల సర్దుబాటు చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంట వెంటనే లారీల్లో నింపి, రైస్ మిల్‌కు పంపించి వేగవంతంగా ధాన్యం కొనుగోలును పూర్తి చేయాలని నిర్వాహకులతో తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన వరి ధాన్యం, రైతుల వివరాలు వెంటవెంటనే ట్యాబ్‌లోని ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, రైతులు, పాల్గొన్నారు.

తప్పు చేసిన కేటీఆర్ లొంగిపోవాల్సిందే

- ఒత్తిడి తట్టుకోలేక ఉలిక్కి పడుతున్న కేటీఆర్
- టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి

నవతెలంగాణ-నంగునూరు



తప్పు చేసిన మాజీ మంత్రి కేటీఆర్ త్వరగా లొంగిపోవాలని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి డిమాండ్ చేశారు. శనివారం నంగునూరులో విలేకర్లతో మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అధికారం అడ్డుపెట్టుకుని అవినీతికి పాల్పడిన కేటీఆర్ చేసిన తప్పుకు జైలుకు వెళ్ళాలని హితవు పలికారు. ఒత్తిడి తట్టుకోలేక క్షణ క్షణం భయం భయం తో ఉలిక్కి పడుతున్నారని ఎద్దేవా చేశారు. అవినీతి కేసుల్లో గుమ్మడి కాయల దొంగలు అనగానే కేసీఆర్, హరీశ్‌రావు ల కుటుంబాలకు భయమెందుకు అని ప్రశ్నించారు. తప్పులు చేశారు కాబట్టే కేటీఆర్, హరీశ్ రావులు ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నారని దానికంటే ఆ కుటుంబం మొత్తం పోలీసులకు లొంగిపోవడం ఉత్తమమని పేర్కొన్నారు. రాజకీయ బాంబులు పేల్తాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అంటే అవి తుస్సు బాంబులని కేటీఆర్ చెప్తున్నాడు. ఆయనకు అంత ఉలికిపాటెందుకు? అవి నాటు బాంబులో లక్ష్మీబాంబులో కాదు తప్పుచేసినవాళ్లకు అవి ఆటంబాంబులు అని తెలిపారు. ప్రజల సొమ్ములను కాజేసి విదేశాలకు తరలించిన బీఆర్ఎస్ నేతలకు చట్టం ప్రకారం శిక్ష తప్పదని హెచ్చరించారు. పేదల సొమ్ము రూ.55 కోట్లను ఎవరి ద్వారా ఎవరికి చేరవేశారో తప్పకుండా చట్టం తేలుస్తుందని హెచ్చరించారు.

ఉద్యమకారుల మహాపాదయాత్రను విజయవంతం చేయలి

- ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర నాయకులు గడిపె మల్లేశ్



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

తెలంగాణ ఉద్యమ కారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రెవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని చేపట్టే ఉద్యమకారుల మహా పాదయాత్రను విజయవంతం చేయాలని ఉద్యమ కారుల ఫోరం రాష్ట్ర నాయకులు గడిపె మల్లేశ్ కోరారు. శనివారంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల హుస్నాబాద్ నియోజకవర్గ స్థాయి సమావేశం నియోజకవర్గ ఇన్చార్జి మాదాసు శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలలొ తెలంగాణ ఉద్యమ కారులకు మెదటి విడుతలో ప్రాధాన్యత ఇవాలన్నారు. 250 గజాల ఇంటి స్థలం, జిల్లా కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు, నెలకు 25వేల ఫింఛన్ తోపాటు మూడు ఏకరాల వ్యవసాయ భూమి త్వరితగతిన ఇచ్చి ఉద్యమ కారులకు న్యాయం చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఉమ్మడి కరీంనగర్ జిల్లా చైర్మెన్ కనకం కుమారస్వామి మాట్లాడుతూ ఈనెల 27,28 తేదీల్లో కరీంనగర్‌లోని తెలంగాణ అమరవీరుల స్మారక స్తూపం నుంచి వేములవాడలోని మహాదేవుని ఆలయం వరకు జరిగే ఉద్యమ కారుల విజయ సంకల్ప మహా పాదయాత్రకు హుస్నాబాద్ నియోజకవర్గ ఉద్యోగకారులు తరలిరావాలని కోరారు. ఉద్యమకారులను గుర్తించినందుకుగాను సీఎం రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్షులు వస్తాదుల సదానందం, శ్రావణ్ రెడ్డి, అయిలేని సంజీవరెడ్డి, నిమ్మల మనోహర్, మహమ్మద్ పాల్గొన్నారు .

ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

నవతెలంగాణ-హవేలీ ఘనపూర్



ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. శనివారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో స్పెషల్ క్యాంపింగ్ డే జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వీప్ ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2025లో భాగంగా మెదక్ జిల్లావ్యాప్తంగా రెండు రోజులు నవంబర్ 10వ ప్రత్యేక ఓటరు నమోదు నిర్వహిస్తున్నామని తెలిపారు. జనవరి 1వ తేదీ 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే యువత, కొత్త ఓటర్‌గా నమోదు చేసుకునేందుకు, మార్పులు సవరణకు, వెలువడిన ఓటరు జాబితాలో అభ్యంతరాల తెలిపేందుకు కోసం బూత్ లెవల్ ఆఫీసర్లు తమ బూత్ కార్యాలయాల్లో అందుబాటులో ఉంటారన్నారు. నూతన ఓటరుగా నమోదుకు ఫామ్ 6, అక్టోబర్ 29న విడుదల చేసిన ఓటర్ ముసాయిదాలో అభ్యంతరాల కోసం ఫారం 7, సవరణలకు ఫారం 8 దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజలు ఆన్లైన్లో వెబ్సైటు ద్వారా కూడా దరఖాస్తూ చేసుకోవచ్చునని కలెక్టర్ తెలిపారు.

ఓటరు నమోదుకు ప్రత్యేక శిబిరాలు

నవతెలంగాణ-మెదక్ టౌన్



ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం 2025 క్యాంపెయిన్‌ను అర్హులైన జిల్లా ప్రజలందరూ వినియోగించుకోవాలని ఆర్డీవో రమాదేవి తెలిపారు. ఈ నెల 9, 10 తేదీల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బూత్ స్థాయి అధికారులు ఆయా పోలింగ్ బూత్‌ల వద్ద అందుబాటులో ఉంటారని, ఓటరు వివరాలను సరిచేసుకోవడం లేదా కొత్త ఓటరుగా నమోదుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓటరుగా నమోదు చేసుకునే మరిన్ని మార్గాలు వెబ్సైట్ ద్వారా ఓటర్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ ద్వారా కూడా ఓటరుగా సులభంగా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.

సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న తహశీల్దార్

నవతెలంగాణ-తూప్రాన్



మండలంలోని వెంకటాయపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో తహశీల్దార్ విజయలక్ష్మి శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్వే చేస్తున్న ఎన్యుమరేట ర్లు గ్రామంలోని కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నమోదు చేయాలని సూచించారు. గ్రామంలోని కుటుంబ సభ్యులు ఎవరైనా అందుబాటులో లేకపోతే మరుసటి రోజు ఆ కుటుంబ సభ్యుల వివరాలు నమోదు చేయడానికి ప్రయత్నించాలన్నారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలను సర్వే ఫార్మాట్లో తప్పులు లేకుండా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్వే చేస్తున్న ఎన్యుమరేటర్లు, రెవెన్యూ సిబ్బంది, ప్రజలు, పాల్గొన్నారు.

మాలల మహా పాదయాత్రను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-చేగుంట

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేకంగా దళితుల ఐక్యత కోసం మాలల మహా పాదయాత్ర విజయవంతం చేయాలని రాష్ట్ర పొలిటి బ్యూరో చైర్మెన్ ర్యాకాం శ్రీరాములు కోరారు. మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో మాల మహానాడు నాయకుడు శేఖర్ ఆధ్వర్యంలో శనివారం సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ర్యాకాం శ్రీరాములు మాట్లాడుతూ ఆగస్టు 1న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ అక్టోబర్ 25 నుంచి తెలంగాణ రాష్ట్ర మాలల మహా పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ మహాపాదయాత్ర మెదక్ జిల్లాకు 23న చేరుకుంటుందని అక్కడినుంచి 24న పాదయాత్రగా రామాయంపేట నర్సింగ్ మీదుగా సాయంత్రం వరకు మాల మహానాడు మహా పాదయాత్ర చేగుంట చేరుకుం టుందన్నారు. పాదయాత్రకు చుట్టుపక్క ల మండలాల అన్ని గ్రామాల మాల సోదరులు, మాల బంధవులు, పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం గెస్ట్ హౌస్‌లో వాల్ పోస్టర్లను, కరపత్రా లను ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు కల్లూ రు సంజీవ, జిల్లా కార్యదర్శి దుబాసి సంజీవ్, మండల లా అధ్యక్షులు బండారు చంద్రయ్య, బైరం సిద్ధిరాములు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు రావు, జిల్లా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఊరట్ల శివ, జిల్లా యూత్ అధ్యక్షులు నరేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్, నర్సాపూర్ మండల అధ్యక్షులు గోవు యాదగిరి, ద్యాగల ఎల్లం, నీరుడు మహిపాల్ మండల బాధ్యులు మాణిక్యం సంజీవ్, ఎగ్గడిమాణిక్యం, కందరి బా బు, ఆయా మండలాల మలమాడు నాయకులు పాల్గొన్నారు.

కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి

- కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్

నవతెలంగాణ-చేర్యాల

కల్లుగీత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్ డిమాండ్ చేశారు. చేర్యాల మండల పరిధిలోని పెద్దరాజుపేట గ్రామంలో శనివారం సొసైటీ అధ్యక్షులు కొయ్యడ బాలయ్య గౌడ్ అధ్యక్షతన కేజీకేఎస్ గ్రామ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బండకింది అరుణ్ ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో రాష్ట్రంలో ఐదు లక్షల కుటుంబాలు కల్లుగీత వృత్తి పై ఆధారపడి జీవిస్తున్నారని, తాళ్ల ఎక్కే క్రమంలో ప్రమాదం జరిగి వందలాదిమంది కాళ్లు, చేతులు విరగడం, నడుము పడిపోవడం, మరణించడం జరుగు తుందన్నారు. ప్రమాదాలను నివారించ డానికి కాటమయ్య రక్ష సేఫ్టీ కిట్టులను కల్లుగీత వృత్తి చేసే వారందరికీ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. నీరా తాటి ఈత ఉత్పత్తుల శిక్షణా కేంద్రం ఏర్పాటు, నందనం లో 5 ఎకరాల భూమి కొనుగోలు తదితర కార్యక్రమాలు చేపట్టిందని, ప్రభుత్వాలు మారడం తగిన శ్రద్ధ చూపక పోవడంతో కార్పొరేషన్ క్రమంగా నిర్వీర్యం అయ్యిందన్నారు. దీని ద్వారా ఎలాంటి పథకాలు అమలు కాలేదన్నారు. ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు రూ.10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు రూ. లక్ష చొప్పన ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం గ్రామ అధ్యక్షులు కొయ్యడ బాలయ్య, చెప్యాల వెంకటేష్, కొయ్యడనగేష్, సంతోష్, కొయ్యడ సంతోష్, బంగారి, బండ కింది రమేష్, బొజ్జ రమేష్, యాదగిరి, నర్సింహులు, నరహరి, తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలో ధాన్యం కొనుగోలుపై సమీక్ష

-జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి

నవతెలంగాణ-సిద్దిపేటకలెక్టరేట్



జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో వరి ధాన్యం కొనుగోలు గూర్చి మండల ప్రత్యేక అధికారులతో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించి జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటివరకు దాదాపు 417 కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాం కొనుగోలు జరుగుతుందని, ఇంకా ఎక్కడైనా కొనుగోలు కేంద్రం లేకపోతే ప్రారంభించి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కేంద్రాలకు ధాన్యం వచ్చినంక ఆరబెట్టి నిర్దీత తేమశాతంకు తూకం వేసి గన్ని సంచుల్లో నింపి వెంటనే మిల్లులకు పంపించాలన్నారు. ఆన్లైన్ చేసి రైతులకు త్వరగా పేమెంట్ జరిగేలా చూడాలని అన్నారు. సన్న రకం ధాన్యంకు అదనంగా కేంద్రాలను ఏర్పాటు చేసి కొనుగోలు చేయాలన్నారు. కేంద్రాల్లో టార్పాలిన్లు, ప్యాడి క్లీనర్లు, గన్ని బ్యాగులు, మాశ్చరైజర్ మిషన్లు అన్నింటిని సంపూర్ణంగా ఉపయోగించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్, మండలాల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సిద్దిపేట

ఆదివారం | 10 నవంబర్ 2024 | www.navatelangana.com

సమగ్ర ఇంటింటి సర్వేకు ఎన్యూమరేటర్లు

నవతెలంగాణ-మర్కుక్



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే శనివారం ఎన్యూరేటర్లు ప్రారంభించారు. మండలంలో 16 గ్రామాల్లో 6749 కుటుంబాలకు గాను 126 కుటుంబాల సర్వే పూర్తయిందని మండల నోడల్ అధికారి ,మర్కుక్ తహసీ ల్దారు అరిఫా తెలియజేశారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ ప్రజలందరూ తమ ఇళ్ల వద్ద అందుబాటులో ఉండాలని, ఎన్యుమరేటర్లకు సహకరించాలని కోరారు. మండలంలో 5 మంది సూపర్వైజర్లు 53మంది ఎన్యుమరేటర్లతో సర్వే చేపట్టారు. వీరందరికీ మండల నోడల్ పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. నేటి నుంచి ఈ నెల 30 వరకు సర్వే కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో రాజలింగం, ఆర్ఐ శ్రీధర్, ఎన్యూరేటర్ రామకృష్ణ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి శాంతి, తదితరులున్నారు.

మున్సిపల్ చైర్ పర్సన్ నివాసంలో కుటుంబ సర్వే



నవతెలంగాణ-సిద్దిపేట

సమగ్ర ఇంటింటి కు టుంబ సర్వేలో భాగంగా సిద్దిపేట పట్టణ 24వ వార్డులో సిద్దిపేట మున్సిపల్ చైర్ పర్సన్ కడవేరుగు మంజుల రాజనర్సు నివాసంలో వారి కుటుంబ సభ్యుల వివరాలను ఎన్యుమరేటర్ శ్రీలత, సూపర్ వైజర్ సాయి కృష్ణ సేకరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మెన్ కడవేరుగు రాజనర్సు ఉన్నారు.

సీఈఐఆర్ టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం

-భాధితునికి ఫోన్ అప్పగించిన అడిషనల్ సీఐ ముత్యంరాజు

నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్



పోగొట్టుకున్న మెబైల్ ఫోన్ సీఈఐఆర్ టెక్నాలజీ సహాయంతో స్వాధీనం చేసుకుని తిరిగి బాధితులకు శనివారం అప్పగించినట్లు గజ్వేల్ అడిషనల్ సిఐ ముత్యంరాజు తెలిపారు. అయన మాట్లాడుతూ ఆర్అండ్ఆర్ కాలనీ గజ్వేల్ చెందిన రవి రెండేండ్ల క్రితం పట్టణంలో ఫోన్ ఎక్కడో పడిపోయిందని నెల రోజుల క్రితం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్‌లో ఫోన్ ఐఎంఈఐ నెంబర్‌ను ఎంటర్ చేసి, బ్లాక్ చేయడం జరిగిందన్నారు. ఫోన్ దొరికిన వ్యక్తి దానిలో సిమ్ కార్డు వేసుకోవడంతో, ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం రాగానే ఫోన్ దొరికిన వ్యక్తి నుంచి ఫోన్ స్వాధీనం చేసుకున్నామన్నారు. ఫోన్లు దొరికిన వెంటనే బాధితురాలకి ఫోన్ అందజేశామన్నారు. ఎవరైతే ఫోన్ పోగొట్టుకుంటే, గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన సమాచారం అందించాలన్నారు. ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాము లపర్తి గ్రామానికి చెందిన చిన్న బోయిని శ్రీరాములు ఇటీవల మృతిచెందాడు. శనివారం మాజీ ఎంపీపీ పాండు గౌడ్ మృతుడి కుటుంబ సభ్యులను ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట నాయకులు ప్రభాకర్, చెక్కలి బాల్ నర్సయ్య, మ్యాకల శ్రీనివాస్, శివ, అశోక్, సాదుల్ల, బిక్షపతి తదితరులున్నారు.

కులగణన పక్కాగా నమోదు చేయాలి

-డీఆర్డీఏ పీడీ



నవతెలంగాణ-దుబ్బాక

సమగ్ర ఇంటింటి సర్వేలో భాగంగా కుల గణనను పక్కాగా నమోదు చేయాలని డీఆర్డీఏ పీడీ, దుబ్బాక నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ జయదేవ్ ఆర్య అధికారులను ఆదేశించారు. మూడు రోజులుగా స్టిక్కరింగ్ ప్రక్రియ పూర్తయిందని, నేటి నుంచి కుటుంబ సర్వే ప్రారంభమైనందున ఫారంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రతి కాలమ్‌ను నింపాలని సూచించారు. శనివారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని లచ్చపేట 11 వ వార్డులో సర్వే జరుగుతున్న తీరును డీఎస్ఓ, దుబ్బాక మండల స్పెషల్ ఆఫీసర్ తనూజతో కలిసి ఆయన పర్యవేక్షించారు. అధికారులకు, ఎన్యూమరేటర్లకు పలు సూచనలు చేశారు. ఆయన వెంట తహసీల్దార్ ఈ.సంజీవ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ కే.రమేష్ కుమార్, ఎంపీడీవో వీ.భాస్కర శర్మ, ఎంఈఓ జే.ప్రభుదాస్, ఐకేపీ ఏపీఎం కృష్ణారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు బంగారయ్య, శ్రీజ శ్రీకాంత్, ఎన్యూమరేటర్లు, సిబ్బంది ఉన్నారు.

చలికాలం జాగ్రత్తలు పాటించండి

-డా. హేమరాజ్ సింగ్

నవతెలంగాణ-దుబ్బాక



చలికాలంలో ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు పాటించాలని, తద్వారా ఆస్తమా, బ్రెయిన్ స్ట్రోక్, గుండె జబ్బులు రాకుండా కాపాడుకోవచ్చని ప్రభుత్వ ఏరియా వంద పడకల ఆస్పత్రి సూపరిం టెండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్ సూచించారు. శనివారం దుబ్బాక లో ఆయన మాట్లాడారు. చలి తీవ్రత అధికమవుతున్నందున చిన్న పిల్లలు, వృద్దులు, దూర ప్రయాణాలు చేసే వారు తగు రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ఎవరైనా జబ్బుల బారిన పడితే దుబ్బాకలోని ప్రభుత్వ ఏరియా వంద పడక ఆసుపత్రిని సంప్రదించాలని ఇక్కడ మెరుగైన వైద్య సేవలు అందిస్తామన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

- ఒక్కరు కూడా మిస్ కాకుండా సర్వే చేయాలి
- జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి

నవతెలంగాణ-ములుగు/ సిద్దిపేట/ కొండపాక

ఏ ఒక్కరు కూడా మిస్ కాకుండా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి సర్వే ఎన్యూమరేటర్లను ఆదేశించారు. నేటి నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ప్రారంభమైన నేపథ్యంలో నేడు జిల్లా కలెక్టర్ సిద్దిపేట మున్సిపల్‌లోని 33వ వార్డు, కొండపాక మండలం దుద్దెడ గ్రామం, ములుగు మండల కేంద్రంలో పర్యటించి సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేను పర్యవేక్షించి మొదటి రోజు కాబట్టి వివరాల సేకరణలో ఏమైనా ఇబ్బందులు కలుగుతున్నాయా అని ఎన్యూమరే టర్లను అడిగి తెలుసుకుని ఇబ్బందులు ఉంటే సూపర్వైజర్లకు, ప్రత్యేక అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ



సర్వేలో భాగంగా ఈనెల 6 నుంచి 8వ తేదీ వరకు ఇంటింటికి స్టిక్కరింగ్ వేయడం పూర్తి చేశామని శనివారం నుంచి ప్రభుత్వం నిర్దేశించిన ఫారంలో సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ, కుల వివరాలను ప్రతి కుటుంబం నుంచి సేకరించి నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. శనివారం మొదటి రోజు కాబట్టి ఎన్యుమరేటర్లు ఎలాంటి పొరపాట్లు చేయకుండా జాగ్రత్తగా వివరాలను పొందుపంచాలన్నారు. దాదాపు 57కు పైగా అంశాల్లో వివరాలను నమోదు చేయవలసి ఉన్నందున ఎమ్యూనరేటర్‌కు ఒక సహాయకులను నియమిం చుకుంటే బాగుంటదని సూచించారు. ప్రతి ఒక్క బ్లాకుకు ఒక ప్రత్యేక ఎన్యూమరేటర్ ఉండేలా జాగ్రత్తగా తీసుకోవాలని అన్నారు. అన్ని స్థాయిల స్పెషల్ ఆఫీసర్లు క్షేత్రస్థాయిలో తిరుగుతూ సర్వేలో ఏమైనా ప్రాబ్లం ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఈ సర్వే వలన ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా రూపొందించడానికి అవకాశం మెరుగవుద్ది కాబట్టి ప్రతి ఒక్కరూ ఆధార్ కార్డు, రేషన్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం తదితర వివరాలను తమ వద్ద ఉంచుకొని సర్వే కోసం వచ్చిన న్యూమరే టర్లకు వివరాలు అందించి నమోదు చేసుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కలెక్టర్ వెంట సిద్దిపేట ఆర్డీవో సదానందం, సిద్దిపేట మున్సి పల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, కొండపాక తహసీల్దార్ దిలీప్ కుమార్, గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, ములుగు తహసీల్దార్ ప్రవీణ్ రెడ్డి తదితరులున్నారు

పత్తి, మొక్కజొన్న రైతులను దోచుకుంటున్న దళారులు

-బోరున విలపిస్తున్న రైతులు

నవతెలంగాణ-కోహెడ



పత్తి, మొక్కజొన్న రైతులను అందించే అదునుగా దోచుకుం టున్న వైనం మండలంలోని తీగల కుంటపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. రైతులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన వేల్పుల సతీష్ 4 ఎకరాల భూమిలో పత్తి సాగు చేసి విక్రయిస్తుంచేందుకు మండలంలోని వింజపల్లి గ్రామ శివారులో గల మణిదీప్ పౌల్ట్రీ వేయింగ్ బ్రిడ్జిపై సదరు రైతు తూకం వేయగా 41 క్వింటళ్ళ 31 కిలోలుగా నమోద్యెంది. దీంతో సదరు రైతు అనుమానంతో మరోక తూకం లక్ష్మి సాయి వేబ్రీడ్జి వద్దకు వెళ్ళి జోకించగా 45 క్వింటళ్ళుగా చూపించడంతో రైతు ఆందోళనకు గురయ్యాడు. ఆరుగాలం కష్టించి పండిరచిన రైతుకు నష్టం వాటిల్లడంతో ఏం చేయాలో దిక్కు తోచని స్థితికి లోనయ్యాడు. దీంతో ఆందోళన గురైన రైతు మరోక మారు మణిదీప్ పౌల్ట్రీ వేయింగ్ బ్రిడ్జికి వెళ్ళి తూకం వేయించగా 44 క్వింటళ్ళ పత్తి తూకం రావడంతో సుమారు 3 క్వింటళ్ళ పత్తి తేడా వచ్చిందనే విషయాన్ని పత్తిరైతు గమనించి విస్తుపోయాడు. దీంతో గ్రామ రైతులు ఆందోళనగు దిగి, ప్రభుత్వం తూకంలో తేడాలు వస్తున్నప్పటికి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని ఆందోళన వ్యకం చేశారు. అలాగే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ధరఖాస్తు చేయగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తానని పోలీసులు తెలిపారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అధికారులు తగిన చొరవ తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

సీపీఐ(ఎం) మున్సిపల్, మండల కార్యదర్శుల ఎన్నిక

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ.భాస్కర్



నవతెలంగాణ -దుబ్బాక

సీపీఐ(ఎం) మున్సిపల్, మండల కార్యదర్శులను ఏకగ్రీ వంగా ఎన్నుకోవడం జరిగిందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జీ.భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఈనెల 7న దుబ్బాక పట్టణంలో నిర్వహించిన సీపీఐ(ఎం) మండల 4వ మహాసభల్లో భాగంగా పలు కీలక నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, నూతన కార్యదర్శులను, నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. సీపీఐ(ఎం) దుబ్బాక మున్సిపల్ కార్యదర్శిగా పట్టణ కేంద్రానికి చెందిన కొంపెల్లి భాస్కర్, దుబాక మండల కార్యదర్శిగా రఘోత్తంపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి నవీన లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు చెప్పారు. మున్సిపల్ నూతన కార్యవర్గ సభ్యులుగా ఎండీ.సాజిద్, రాజు, కాకల్ల.మల్లికార్జున్ లను, అలాగే మండల నూతన కార్యవర్గ సభ్యులుగా ప్రశాంత్, ఎండీ.సాదిక్, దేవ య్య, దినేష్‌ల ను ఎన్నుకోవడం జరిగిందని వివరించారు.

-పలు తీర్మానాలకు ఆమోదం

నాలుగో మండల మహాస భల్లో భాగంగా పలు తీర్మానాలను ఆమోదించడం జరిగింది. 1.దుబ్బాక మండ లాన్ని రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి. 2.మండలంలో భూములు కోల్పోతున్న వారికి భూమికి భూమి, మార్కెట్ విలువతో సమానంగా నష్టపరిహారం చెల్లించాలి. 3. కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీల ప్రకారం ఆసరా, వికలాంగుల పెన్షన్లు, బీడీ కార్మికుల జీవన భృతి ని వెంటనే పెంపుదల చేయాలి. 4. దుబ్బాక పట్టణ కేంద్రంలో నిర్మించిన కామన్ డబుల్ బెడ్రూంలు,



హమాలీ కార్మికుల కోసం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో వెంటనే అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలి. 5.రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలుచేసి, రైతులను మోసం చేస్తున్న దళారుల పైన చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలి. అలాగే రైతులకు సకాలంలో ఎరువులు,విత్తనాలు ఉచితంగా సరఫరా చేయాలి. 6.నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రయివేటు విద్యాసంస్థలపైన కఠిన చర్యలు తీసుకోవాలి. 7.మండలంలో ప్రభుత్వ విద్య, వైద్యాన్ని బలోపేతం చేసి ప్రజలను ఆదుకోవాలి. 8.దుబ్బాక పట్టణాన్ని, మండలాన్ని సమగ్రంగా అభివృద్ధి చేయాలి. 9.చేనేత సహకార సంఘాన్ని బలోపేతం చేసి చేనేత కుటుంబాలకు ఉపాధి అవకాశాలను పెంచాలి. 10.నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు దుబ్బాక ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఆమోదించిన తీర్మానాలు అమలు చేయాలని డిమాం డ్ చేశారు. ఈ మహాసభలకు హాజరై విజయవంతం చేసిన, సహకరించిన రైతు సంఘాలు, కార్మిక, హమాలి, కూలీలకు, సీపీఐ(ఎం) నాయకులు, కార్యకర్తలకు, అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సర్వేకు ప్రజలు సహకరించాలి



నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రభుత్వం చేపట్టిన సర్వేకు ప్రజలు సహకరించాలని స్పెషల్ ఆఫీసర్ గణేష్, తహసీల్దార్ హరికిషన్ తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే మండలంలో వారు ప్రారంభించి మాట్లాడారు. మండలంలో 51 బ్లాక్‌లను గుర్తించి ఎన్యుమా నటర్‌లను ఏర్పాటు చేశామన్నారు. గ్రామాల్లో కుటుంబాల వద్దకు వెళ్లి సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ కుల సర్వే నిర్వహిస్తున్నారని తెలియజేశారు. సర్వేతో అన్ని వర్గాల ప్రజలకు రాబోయే రోజుల్లో ఎంతగానో మేలు చేకూరుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గణేష్ రెడ్డి, ఆర్ఐ రాజ్ కుమార్, ఎంపీఓ జహీరుద్దీన్, పలువురు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ, ఎంపీటీసీ కౌన్సిలర్ ఎన్నికల్లో సత్తా చాటాలి

-బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగంపల్లి యాదగిరి



నవతెలంగాణ-హుస్నాబాద్‌రూరల్

జెడ్పీటీసీ, ఎంపీటీసీ కౌన్సిలర్ ఎన్నికల్లో బీఎస్పీ సత్తా చాటాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగంపల్లి యాదగిరి పిలుపుని చ్చారు. శనివారం హుస్నాబాద్ పట్టణంలో బీఎస్పీ కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు ఓం ప్రకాష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలగందుల శంకర్ సమక్షంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుస్నాబాద్ నియోజకవర్గంలో 50వేల సభ్యత్వాలు నమోదు చేయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పచ్చిమట్ల రవీందర్ గౌడ్, అధ్యక్షులు వెలుపుల రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఈర్ల మల్లేష్, నాయకులు సుధాకర్, జేరిపోతుల రవీందర్, బోయిని బాబు, చిట్యాల శ్రీనివాస్, మొగిలిపాక శ్రీనివాస్, హనుమంతు, తదితరులు పాల్గొన్నారు.

కుల గణన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

-డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్



నవతెలంగాణ-మిరుదొడ్డి

సామాజిక కుల గణన సర్వేను పకడ్బందీగా నిర్వహించా లని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. శనివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సర్వేను ప్రజలు సద్వినియోగం చేసుకొని సామాజిక, ఆర్థిక ,రాజకీయ ,విద్య ఉపాధి తదితర తమ వాస్తవ పరిస్థితులను నమోదు చేసుకోవాలన్నారు. దేశంలో ఓబీసీల జనాభా లెక్కలు 1931 తర్వాత ఈ కులగణన ద్వారా వెల్లడవుతాయన్నారు. ఈ సర్వే ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ అన్ని కులాల జనాభా లెక్కలు బయటపడుతాయన్నారు. కుల వివక్షకు గురవుతున్న దళితులు కుల వివక్ష, దేవాలయంలోకి ప్రవేశానికి నిరాకరణ, దాడుల వివరాలను సర్వే లో చెప్పాలని కోరారు. భూమి లేని కుటుంబాలు, ఉపాధి లేని యువత, నిరుద్యోగం సర్వేలో వెల్లడించాలన్నారు. సామాజిక సర్వేను డీబీఎఫ్ స్వాగతిస్తూ ఇది సామాజిక న్యాయానికి నాంది పలుకతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు, జిల్లా నాయకులు పి.కిరణ్, లింగం తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర ఆపదలో పోలీస్ సేవలు

-గజ్వేల్ షీటీం ఏఎస్ఐ శ్రీరాములు



నవతెలంగాణ-గజ్వేల్‌రూరల్

ప్రతి ఒక్క రు అత్యవసర సమయంలో పోలీసు సేవలను వినియోగించుకోవాలని గజ్వేల్ షీ టీం ఏఎస్ఐ శ్రీరాములు అన్నారు. శనివారం గజ్వేల్ పట్టణంలో పోలీస్ అత్యవసర నెంబర్ వన్ గోడలకు అతికించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరు పోలీస్ అత్యవసర నెంబర్లను వాడుకోవాలన్నారు. ఇందులో భాగంగానేగజ్వేల్ పట్టణం ఎడ్యుకేషన్ హబ్, గజ్వేల్ ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పబ్లిక్ ఎక్కువగా తిరిగే ప్రదేశాల్లో పార్క్ ప్రదేశాల్లో పోలీస్ అత్యవసర సేవ నెంబర్లు అందుబాటులో ఉన్నాయన్నారు. పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం షీటీమ్ నెంబర్, సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్, చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్, డయల్ 100, నెంబర్లను వాల్ పెయింటింగ్ వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ లో శుభం గార్డెన్స్‌లో బీఆర్ఎస్ నాయకులకు అయిలేని గాల్ రెడ్డి కుమారుడు భారత్ రెడ్డి అఖిల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మెన్ రాజారెడ్డి, బీఆర్ఎస్ అధికార ప్రతినిధి సుద్దాల చంద్రయ్య, మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపీపీ లకావత్ మానస, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగం మదన్ హన్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు వెంకటరామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల అమలు కోసం పోరాటం చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట

నీ పోరాటం హరీశ్ రావు మీద కాదు, ఆరు గ్యారంటీల అమలు కోసం చేయాలని, హరీశన్న దయవల్లె నేను బ్రతికున్న, ఇది నా పునర్జన్మ అని అన్నది అప్పుడే మర్చిపోయావా అని కాంగ్రెస్ నాయకులు సాకి ఆనంద్‌ను బీఆర్ఎస్ నాయకులు సాయి ప్రేమ్ ప్రశ్నించారు. శనివారం పట్టణంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పూటకో పార్టీ మారి తల్లి పాలు తాగి రొమ్మును గుద్దే నీలాంటి వాళ్లకు హరీశన్న గురించి మాట్లాడే అర్హత లేదుని అన్నారు. అధికారం కోసం వెంపర్లాడే నీ లాంటి వారిని చూసి ఊసరవెల్లి కూడా సిగ్గు పడుతుంది. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలు దళిత బంధు, డబుల్ బెడ్రూమ్, గృహలక్ష్మి పథకాల్లో నువ్వు అక్రమాలకు పాల్పడ్డాది ముమ్మాటికి నిజం, వార్డు ప్రజలు మిమ్మల్ని గెలిపిస్తే, మీరు మాత్రం మీ కుటుంబ సభ్యులకు మాత్రమే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇచ్చుకుంది నిజం కాదా అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్దెల నర్సింలు, గ్యాదరి సందీప్, సమాల్ల గణేష్, ఎర్ర రజనీకాంత్, సోషల్ మీడియా ఇంచార్జి బత్తుల ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి చెలిమి చేయూత

నవతెలంగాణ-గజ్వేల్ రూరల్



ఆపదలో ఉన్న వారికి చెలిమి ఫౌండేషన్ చేయూతని అందిస్తుం దని ఫౌండేషన్ అధ్యక్షులు మంగిలి పల్లి కిరణ్ కుమార్ అన్నారు. శనివారం ఫౌండేషన్ ఆధ్వర్యంలో 71వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట ్లాడుతూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లోని 10వ వార్డు రామాలయం వీధికి చెందిన చిక్కుడు కిరణ్ గజ్వేల్‌లో ప్రయివేట్ ట్రాన్స్పోర్ట్ లో ట్రాలి ఆటో తోలుకుంటూ కుటుంబానికి పోషిస్తున్నాడన్నారు. గత ఆగస్టు నెల 20వ తేదీన ఆక్సిడెంట్‌లో గౌరారం వద్ద తను మృతి చెందారని పేర్కొన్నారు. తన భార్య పావని, ముగ్గురు పిల్లలు ఉన్నారన్నారు. వారి కుటుంబం ఆర్థికంగా దీన స్థితిలో ఉండగ చెలిమి ఫౌండేషన్ సభ్యులు గుంటుకు శ్రీనివాస్ సమాచారం ఇచ్చారన్నారు. చిక్కుడు కిరణ్ నిరుపేద కుటుంబానికి ఆర్థిక భరోసాగా ఇవ్వలని నిర్ణయించమ న్నారు. చిక్కుడు కిరణ్ భార్య పావని చెలిమి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ. 3500నిత్యావసర సరుకులు, నగదు రూ.11 వేల500 వందలు, మొత్తం రూ.15వేల విలువ అందచేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కొండాపురం యాదగిరి, మజీ అధ్యక్షులు గుర్రమ్ తులసీ దాస్ , గుంటుకు శ్రీనివాస్, పెదూరి శ్రీనివాస్, పిట్ల ఆంజనేయులు, యాట ఆంజనేయులు, గంగిశెట్టి రమేష్, టెంటు మెతుకు నర్సింలు, నాగపూరి రమేష్, పాల్గొన్నారు.

కొండపాకలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-కొండపాక

హైదరాబాద్‌కు చెందిన ఆసియన్ ఇన్స్ స్టూట్ ఆఫ్ టెక్నాలజీ, యూరాలజీ అడ్మి నిస్ట్రేటర్ జీకే రాజు ఆధ్వర్యంలో శనివారం కొండ పాకలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సాధారణ పరీక్షలతోపాటు మూత్ర పిండాలకు సంబం ధించిన వ్యాధుల రోగులకు తగిన సూచనలు చేసి వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. 200 మందికి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు గౌతం, జార్జి మూలార్, సందీప్ కుమార్, గౌతం కుమార్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
ఆదివారం | 10 నవంబర్ 2024 | www.navatelangana.com

తిరుపతిలో సిద్దిపేట కవి పుస్తకం ఆవిష్కరణ

నవతెలంగాణ-సిద్దిపేట



భావనా ప్రియ సాహితీ వేదిక ఏడేళ్ల పండుగ సందర్భంగా జాతీయ సంస్కృత విశ్వ విద్యాలయం తిరుపతిలో ఎన్సీహెచ్ చక్రవర్తి ఆధ్వర్యంలో మూడు రోజులు సాహిత్య సభలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా మొదటి రోజు 21 పుస్తకాలు ఆవిష్కరించారు. సిద్దిపేట జాతీయ సాహిత్య పరిషత్ సభ్యుడు సహజకవి, అష్టావధాని బండకాడి అంజయ్య గౌడ్ రచించిన అనఘ శతకము ఆవిష్కరిండం జరిగింది. సిద్దిపేట నుంచి రచనలు సాగిస్తూ తిరుపతిలో పుస్తకావిష్కరణ గావించిన అంజయ్య గౌడ్‌ను సిద్దిపేట జా.సా.ప. సభ్యులు ఐతా చంద్రయ్య, ఎన్నవెల్లి రాజమౌళి, ఉండ్రాళ్ళ రాజేశం, వరుకోలు లక్ష్మయ్య, బస్వ రాజ్ కుమార్, సింగీతం నరసింహారావు, కోణం పర్శరాములు, మంచినీళ్ల సరస్వతి, ఎడ్ల లక్ష్మి, చిరంజీవి, తిరుపతి, డాక్టర్ సుధాకర్ తదితరులు అభినందనలు తెలిపారు.

జాతీయ యోగ పోటీలకు సిద్దిపేట క్రీడాకారుడు

నవతెలంగాణ-సిద్దిపేట



యోగాసన భారత్ ఆధ్వర్యంలో నిర్వహించే 5వ జాతీయ సబ్ జూనియర్, జూనియర్ యోగా పోటీల్లో సిద్దిపేటకు చెందిన యువ యోగ క్రీడాకారుడు వినయ్ కుమార్ రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యమయిస్తున్నారు. అస్సాం రాష్ట్రంలోని గౌహతిలో ఈనెల 11 నుంచి 14 వరకు జరిగే ఈ పోటీల్లో ట్రెడిషనల్ యోగ విభాగంలో 10-14 ఏండ్ల మధ్య వాళ్లకు నిర్వహించే పోటీల్లో వినయ్ కుమార్ ఎంపికయ్యారని సిద్దిపేట యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట అశోక్, ప్రధాన కార్యదర్శి నిమ్మ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గత నెలలో జరిగిన రాష్ట్ర యోగ పోటీల్లో పాల్గొన్న వినయ్ కుమార్ అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఈ అవకాశాన్ని పొందినట్లు చెప్పారు. యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కొమురవెల్లి అంజయ్య, చీఫ్ పాట్రన్ చిప్ప ప్రభాకర్, ఉపాధ్యక్షులు విక్రమ్ రెడ్డి, హరి ప్రసాద్‌లు అభినందనలు తెలిపారు.

కలెక్టర్‌ను సన్మానించిన నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట

పట్టణంలోని 33 వ వార్డులో శనివారం సమగ్ర కుటుంబ సర్వేను పరిశీలించడానికి వచ్చిన జిల్లా కలెక్టర్ మనుచౌదరిని వార్డు బీఆర్ఎస్ నాయకులు మోయిజ్, మున్సిపల్ కో ఆప్షన్ మెంబర్ సయ్యద్‌లు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బీసీ సెల్ కోఆర్డినేటర్ ముదిగొండ శ్రీనివాస్, మజ్జు, గోరేమియా తదితరులు పాల్గొన్నారు.

దళిత నేత ముత్యాల భూపాల్‌కు పరామర్శ



నవతెలంగాణ-మిరుదొడ్డి

దళిత ఉద్యమ నాయకుడు ముత్యాల భూపాల్‌ను డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ పరామర్శించారు. ఆరోగ్యంతో భూపాల్ తండ్రి ముత్యాల చిన్న బాలయ్య మరణించారు. శనివారం జరిగిన అంత్రక్రియల్లో శంకర్, వివిధ సంఘాల నాయకులు వేణు, కిరణ్ తదితరులు పాల్గొని బాలయ్యకు నివాళులు అర్పించి, కుటుంబానికి సంతాపం ప్రకటించారు.

నేషనల్ స్విమ్మింగ్‌లో విజేత నారాయణ విద్యార్థి



నవతెలంగాణ-సిద్దిపేట

నారాయణ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పి.యహశ్విన్ రేరాజ్ హైదరాబాదులో నిర్వహించిన నేషనల్ లెవెల్స్ స్విమ్మింగ్ కాంపిటీషన్లో విజేతగా నిలిచాడని నారాయణ పాఠశాల జీఎం గోపాల్ రెడ్డి తెలిపారు. ఏజీఎం చైతన్య రావు, ఆర్ఐ సత్యంరావు, ప్రిన్సిపల్ పులి రమ్య, డీన్ పరశురాం, ఏవో రమేష్, నరేష్‌లు యహశ్విన్‌ను అభినందించారు.

సిద్ధన్నపేటలో ఓటు హక్కు కోసం దరఖాస్తులు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం సిద్దన్నపేట గ్రామంలో శనివారం కొత్త ఓటింగ్ నమోదు కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ బెదురు తిరుపతి మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన యువతి, యువకులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఓటరు లిస్టులో ఏమైనా తప్పులుంటే సవరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓ లావణ్య గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోతారం ఎస్‌లో కులగణన సర్వే



నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్ గ్రామంలో శనివారం కులగణన సర్వే నిర్వహించారు. సర్వే నుతహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి పరిశీలించారు. కులగణన సర్వే సమగ్రంగా ఉండేలా చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎల్లయ్య, సర్వే అధికారులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక లోని 33 కేవీ ఫీడర్‌లో విద్యుత్ మరమ్మత్తుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏడీఈ సీహెచ్.గంగాధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. దుబ్బాక పట్టణ కేంద్రంతో పాటు మున్సిపల్ పరిధిలోని చేర్వాపూర్, రేకులకుంట, చెల్లాపూర్ వార్డులు, మండల పరిధిలోని రాజక్కపేట గ్రామ పరిధిలో ఆదివారం ఉదయం 8 నుంచి 9:30 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, ప్రజలు సహకరించాలని ప్రకటనలో పేర్కొన్నారు.

చేర్యాల నియోజకవర్గ కేంద్రం కోసం బలమైన పోరాటాలు నిర్మిస్తాం

- అనాలోచిత నిర్ణయాల వల్ల డిలిమిటేషన్‌లో నియోజకవర్గ కేంద్రం తరలిపోయింది
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల ప్రాంతం ప్రజల కోరిక రెవెన్యూ డివిజన్ ఏర్పాటు, చేర్యాల నియోజకవర్గ కేంద్రం కోసం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బలమైన పోరాటాలు నిర్మిస్తామని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మోకు కనకారెడ్డి అన్నారు. సీపీఐ(ఎం) చేర్యాల పట్టణ 20వ మహాసభలు శనివారం పట్టణ కేంద్రంలోని వాసవి గార్డెన్‌లో నిర్వహించారు. మహాసభకు అధ్యక్ష వర్గంగా పోలోజు శ్రీహరి, ఇప్పకాయల శోభ, ముస్త్యాల ప్రభాకర్ వ్యవహరించారు. పార్టీ జెండాను సీనియర్ నాయకులు పోలోజు నాగభూషణం ఆవిష్కరించారు. మహాసభకు పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కాముని గోపాలస్వామిలు హాజరయ్యారు. మహాసభలో మోకు కనకారెడ్డి మాట్లాడుతూ చేర్యాలను రెవెన్యూ డివిజన్, నియోజకవర్గ కేంద్రం ఏర్పాటు చేయాలని తమ పార్టీ ఆధ్వర్యంలో గత 8ఏండ్ల కాలంగా వివిధ రూపాల్లో ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆనాటి పాలకుల అనాలోచిత నిర్ణయాల మూలంగా డీలిమిటేషన్‌లో నియోజకవర్గ కేంద్రం తరలిపోవడం జరిగిందన్నారు. సిద్దిపేట జిల్లా అయిన తర్వాత చేర్యాల ఉనికి కోల్పోయే ప్రమాదం ఉన్న తరుణంలో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని పోరాటం కొనసాగిస్తున్నామని అన్నారు. సీపీఐ(ఎం)తో పాటు జేఏసీ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించింది సీపీఐ(ఎం)మాత్రమేనని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా ఏర్పడ్డ తర్వాత చేర్యాల ప్రాంతంలోని మండలాలను కుక్కలు చంపిన విస్తార్లాగా చేర్యాల, కొమరవెల్లి మండలాలను సిద్దిపేట రెవిన్యూ డివిజన్‌లో మద్దూరు, దూలిమిట్ట మండలాలను హుస్నాబాద్ రెవిన్యూ డివిజన్‌లో కలిపారని, చేర్యాల, కొమురవెల్లి, మద్దూరు, దూలిమిట్ట మండలాలను హుస్నాబాద్ ఏసీపీ పరిధిలో కలిపారన్నారు.



ఇలా చేయడం మూలంగా చేర్యాల ప్రాంత ఉనికికే ప్రమాదంగా మారిందని, ఈ ప్రాంత అస్తిత్వం, అన్ని విధాలుగా అభివృద్ధి చెందాలంటే అన్ని అర్హతలు కలిగినటువంటి ఈ నాలుగు మండలాలతో రెవిన్యూ డివిజన్‌ను ఏర్పాటు, పాత చేర్యాల నియోజకవర్గ కేంద్రాన్ని తిరిగి సాధించేంతవరకు సీపీఐ(ఎం) ప్రజాల పక్షాన నిరంతరం పోరాటం కొనసాగిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజలను సమీకరించి రాబోయే కాలంలో పోరాటం మరింత ఉధృతంగా ముందుకు సాగుతుందని, విశాల వేదిక ద్వారా ఉద్యమాన్ని బలోపేతం చేస్తామని అన్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఇక్కడున్నటువంటి రాజకీయ పార్టీల్లో జేఏసీలో కొన్ని ఇబ్బందులు తలపెట్టి అధికార పార్టీలో ఉన్న వ్యక్తిని జేఏసీ చైర్మెన్ గా ప్రకటించుకొని ఈ పోరాటాన్ని నీరుగార్చాలని ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని, పార్టీ నాయకత్వం అన్ని వర్గాల మేధావులు, విద్యార్థులు, యువకులను కలుపుకొని జేఏసీని ఏర్పాటు చేసి రెవెన్యూ డివిజన్, చేర్యాల నియోజకవర్గం సాధించేంతవరకు పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ మహాసభలో పార్టీ చేర్యాల మండల కార్యదర్శి కొంగరి వెంకట మావో, చొప్పరి రవికుమార్, బండ కింది అరుణ్ కుమార్, దాసరి ప్రశాంత్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, పట్టణ కమిటీ సభ్యులు ఆముదాల నర్సిరెడ్డి, రాళ్ల బండి భాస్కర్, ఆముదాల రంజిత్ రెడ్డి, బోయిని మల్లేశం, ఎర్రబోసు అశోక్, బుట్టి చందు తదితరులు పాల్గొన్నారు.

అధికారం లేక బీఆరెస్సోళ్లకు నిద్ర పట్టడం లేదు

- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



నవతెలంగాణ-సిద్దిపేట

అధికారం లేకుంటే బీఆర్ఎస్ నాయకులకు నిద్ర పట్టడం లేదని, సీఎం రేవంత్ రెడ్డి పై అనేక విమర్శలు చేస్తున్నారని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. శనివారం కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ సీఎం బర్త్ డే వేడుకలు చేసుకోవడం తప్ప గతంలో ఎవరూ చేసుకోలేదా, సిద్దిపేటలో దళిత నాయకుడు సాకీ ఆనంద్ 2వేల మందికి చీరల పంపిణీ చేశాడని, ఇతర నాయకులు సేవా కార్యక్రమం చేశారని, కానీ హరీశ్‌రావు మనుషులు ఫ్లెక్సీలు చింపి వేయడం సరికాదని, హరీశ్‌రావుకు అడ్డు ఎవడు అంటూ నినాదాలు చేయడం ఎంతవరకు న్యాయమన్నారు. ఓ దళిత నాయకుడు పేదలకు చీరలు పంపిణీ చేయడం హరీశ్‌రావు ఓర్వలేకపోయాడని అన్నారు. హరీశ్‌రావు రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తున్నాడని ఆరోపించారు. గడ్డం శ్రీనివాస్ గతంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తే ఆయనపై కేసులు నమోదు చేసి, బైండోవర్ చేశారని, ఇప్పుడు సీఎం క్రికెట్ కప్పును నిర్వహిస్తుంటే అనేక అడ్డంకులు అధికారులతో ఏర్పరుస్తున్నారని, అది మంచి విధానం కాదని అన్నారు. గతంలో పోలీసులను నానా బూతులు తిట్టిన హరీష్ రావు, తాము మాత్రం పోలీసులను గౌరవిస్తుంటే ఓర్వలేకపోతున్నారని, సీఎం జన్మదిన వేడుకలలో ఏసీపీని స్టేజి మీదకి రావాలని తానే పిలిచానని, తమ పత్రికలో ఏసీపీ పై వార్తలు రాయించడం వారికే చెల్లిందన్నారు. ఐఏఎస్, ఐపీఎస్ ఉద్యోగులను కాలు మొక్కించుకున్న ఘనత బీఆర్ఎస్ నాయకులదని అన్నారు. గులంగిరి చేస్తేనే గుర్తింపు ఇచ్చారన్నారు. మైనంపల్లి గో బ్యాక్ అని నినాదాలు చేసిన మిమ్మల్ని అడ్డుకోవడం తమకు సాధ్యమని, కానీ కాంగ్రెస్ పార్టీ స్వేచ్ఛకు అవకాశం ఇస్తుందని, మీ తెలివి తక్కువ తనానికి బాధ కలుగుతుందన్నారు. తాను సిద్దిపేటకు ఒక్కడినే వచ్చానని, అడ్డుకుంటారో చూస్తానని అన్నారు. స్నేహపూర్వకంగా ఉండి నియోజకవర్గ అభివృద్ధికి పని చేయించుకోవాలని హరీశ్‌రావుకి హితువు పలికారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, అతు, ఆనంద్, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, యాదగిరి, రియాజ్, కలిముద్దీన్, లక్ష్మి, మహేందర్, బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై ధాన్యం పోసి ప్రజల ప్రాణాలుకు హాని కలిగించదు

- రైతులకు అవగాహన కల్పిస్తున్న సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను



నవతెలంగాణ-సిద్ధిపేటరూరల్

రైతులు రోడ్లపై ధాన్యం పోసి ప్రజల ప్రాణాలకు హాని కలిగించదని సిద్దిపేట రూరల్ సిఐ సూచించారు. శనివారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని బుస్సాపూర్ గ్రామంలో రోడ్డు పై కొంతమంది రైతులు దాన్యం పోసి వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తున్నారని సమాచారం రాగా వెంటనే సంఘటన స్థలానికి వెళ్లి సంబంధిత రైతులతో మాట్లాడి రోడ్డుపై దాన్యం పోయవద్దని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రైతులు బావి దగ్గర ఇండ్ల వద్ద లేదా ఇతర ప్రదేశాలలో ధాన్యం పోయడానికి ఏర్పాటు చేసుకోవాలి సూచించారు. నిర్లక్ష్యంగా రోడ్లపై ధాన్యం పోసి అమాయక ప్రజల ప్రాణాలు పోవడానికి కారణం కావొద్దు, రోడ్లపై ధాన్యం పోసి రాత్రి సమయంలో నల్ల కవర్ కప్పి చుట్టూ రాళ్లు పెట్టడం వల్ల అది గమనించని మోటార్ సైకిల్ వాహనదారులు తగిలి చనిపోవడం జరుగుతుంది. ఎవరైనా ధాన్యాన్ని రోడ్లపై నిర్లక్ష్యంగా పోస్తే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అరెస్టు చేయడం సిగ్గుచేటు

నవతెలంగాణ-ములుగు



హుజురాబాద్‌లో దళితులకు దళిత బంధు డబ్బులు బ్యాంకులో ఉన్న వాటిని ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అడ్డకాలు వేయడం సరైనది కాదని ములుగు మండల బీఆర్ఎస్ దళిత సంఘం సీనియర్ నాయకుడు ఆదాస్ రవి అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో హుజురాబాద్ లోని దళిత బంధు డబ్బులు బ్యాంకులో ఉన్నప్పటికి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే దళిత బంధు డబ్బులు నిలిపివేయడం జరిగిందన్నారు. ఈ విషయంపై దళిత సంఘాలు ధర్నా నిర్వహిస్తే మద్దతు తెలపడానికి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి రావడంతో పోలీసులు ఆయను అక్రమంగా అరెస్టు చేయడం తగదన్నారు. విడుదలైన డబ్బులు ఇచ్చి దళితులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. లేనియెడల దళిత సంఘాలతో జిల్లా వ్యాప్తంగా ధర్నా కార్యక్రమాలు చేయడానికి బీఆర్ఎస్ దళిత సంఘాలు కలిసి ధర్నా కార్యక్రమాలు చేస్తామన్నారు.

సర్వేలో కుటుంబ వివరాలు నమోదు చేసుకోవాలి



నవతెలంగాణ-మద్దూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో ప్రజలు కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలని చేర్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ కామిడీ జీవన్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో ఎంపీడీవో రామ్మోహన్‌తో కలిసి సమగ్ర కుటుంబ సర్వేను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఇంటింటి కుటుం బ సర్వేలో ప్రజలు స్వచ్ఛందంగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు. అదేవిధంగా మండలంలోని మర్మముల గ్రామంలో మండల స్పెషల్ ఆఫీసర్ రాధిక, ఏవో రామకృష్ణ, ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వేను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు గద్ద వెంకటేశ్వర్లు, రేణుక, ఎనిమనేటర్‌లు పాల్గొన్నారు.

బ్యాంకు ఖాతాకు ఆధార్ లింకు తప్పనిసరి

-వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఎస్ స్వామి

నవతెలంగాణ-తొగుట



సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేసేందుకు బ్యాంకు ఖాతాకు ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఎస్ స్వామి కోరారు. శనివారం ప్రెస్ నోట్ ద్వారా తెలిపిన సమాచారం ప్రకారం సీసీఐ ద్వారా పత్తి విక్రయించే రైతులు ఆధార్ తో అనుసంధానమైన మొబైల్ నంబర్, బ్యాంకును ఖాతా రెగ్యులర్‌గా ఉన్నదా? లేదా? నిర్ధారించుకొనవలని సూచించారు. ప్రస్తుతం వాడుకలో ఉన్న మొబైల్ నంబర్‌ను ఆధార్‌తో అనుసంధానం చేసుకొనుటకు మీ సమీప "ఆధార్ కేంద్రం" కు వెళ్లి అనుసంధానం చేసుకోవాలని అన్నారు. ఒకవేళ బ్యాంకు ఖాతా పని చేయనట్లైతే ఆ బ్యాంకుకు వెళ్లి సరి చేసుకోవాలన్నారు. లేకుంటే మీ పేరున వాడుకలో ఉన్న ఇతర బ్యాంకు ఖాతాను ఆధార్‌తో అనుసంధానం చేసుకోవాలని, ఆ బ్యాంకు ఖాతాలో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చెల్లింపులు చేసేందుకు అనుకూలంగా వుంటుందని వివరించారు.

పోలీసులు ప్రజలకు జవాబుదారిగా ఉండాలి

- గజ్వేల్ ఏసీపీ పురుషోత్తం రెడ్డి



నవతెలంగాణ-రాయపోల్

శాంతిభద్రతలు పరిరక్షించడంలో పోలీసులు ప్రజలతో జవాబుదారితనంగా ఉండాలని సమస్యలతో పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ప్రజలతో మర్యాదగా మెదలాలని గజ్వేల్ ఏసీపీ కె. పురుషోత్తం రెడ్డి అన్నారు. శనివారం రాయపోల్ మండలం బేగంపేట పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. అందులో భాగంగా మొదటగా బేగంపేట్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ ఏసీపీ సమక్షంలో సిబ్బందితో పరేడ్ నిర్వహించారు. అనంతరం ఆయన పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. అలాగే పోలీస్ స్టేషన్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ సమస్యలతో న్యాయం కోసం పోలీస్ స్టేషన్ వచ్చే ప్రజలతో ముఖ్యంగా రిసెప్షన్ సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలని, వారి సమస్యలను విని వాటికి అనుగుణంగా చర్యలు తీసుకునే విధంగా చేయాలన్నారు. కేసులలో కన్విక్షన్ రేటును పెంచాలని సూచించడం జరిగింది. అదేవిధంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించడం జరిగిందన్నారు. ప్రజలకు ఉత్తమ సేవలందించి పోలీస్ శాఖపై నమ్మకాన్ని మరింత పెంచే విధంగా ప్రవర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో తొగుట సీఐ షేక్ లతీఫ్, బేగంపేట్ పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ అమృత్, బేగంపేట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పట్టభద్రులందరి పక్షాన మండలిలో గొంతు వినిపిస్తా

-పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పోకల నాగయ్య

నవతెలంగాణ-సిద్దిపేట

గ్రాడ్యుయేట్స్ అంద రూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును ఎన్రోల్మెంట్ చేయించుకుని వినియోగించుకోవాలని, పట్టభద్రు లందరి పక్షాన శాసన మండలిలో తన గొంతు వినిపిస్తా అని తెలంగాణ లెక్చరర్స్ ఫోరం రాష్ట్ర కన్వీనర్, పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి పోకల నాగయ్య తెలిపారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరోనా సమయంలో కూడా నిరుద్యోగుల, ప్రయివేటు ఉద్యోగుల గురించి లెక్చరర్ల ఫోరం ఎంతో కృషి చేసిందన్నారు. ప్రయివేటు జూనియర్, డిగ్రీ కళాశాలల, ప్రయివేట్ పాఠశాలల పనిచేస్తున్నటువంటి ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలపై గత 18 ఏండ్ల నుంచి నిరంతరం పోరాటం చేస్తున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రయివేటు ఉపాధ్యాయ, అధ్యాపకుల నుంచి తాను స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉంటున్నానని తెలిపారు. నిరుద్యోగ ఉపాధ్యాయ, అధ్యాపక సమస్యలపై త్వరలోనే ఒక మేనిఫెస్టో రూపొందించి విడుదల చేస్తానన్నారు. తనను ఆదరించి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అవుల రాజేష్ యాదవ్, టీఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సింగపాక కైలాష్, టీఎల్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహులు, చిక్కుడు మహేష్, వెంకటేశ్వర్లు, రంజిత్ రెడ్డి పాల్గొన్నారు.



సర్వే విజయవంతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

-జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్



నవతెలంగాణ-కొండపాక

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేసేం దుకు అధికారులు అంత కృషి చేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. కొండపాక మండలంలోని రాంపూర్, కుకునూరు పల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను ఆకస్మికంగా ఆయన సందర్శించి ఎన్యుమరేటర్లు సర్వే చేస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా సర్వే ఉద్దేశాన్ని ప్రజలకు క్లుప్తంగా వివరించి వారికి సంబంధించిన సామాజిక, రాజకీయ,ఆర్థిక, కుల వివరాలను ఎలాంటి తప్పులకు అవకాశం లేకుండా ప్రభుత్వం అందించిన ఫామ్‌ల్లో నమోదు చేయాలని అన్నారు. ఎవరికైనా సర్వేపై సందేహాలు ఉంటే వాటిని కూడా నమోదు చేసుకొని తమ దృష్టికి తీసుకురావాలని ఎన్యుమరేటర్లకు, సూపర్వైజర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంట స్థానిక తహసీల్దారులు, ఎంపీఓలు తదితరులు ఉన్నారు.